




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కర్నూలు నంద్యాల

శనివారం | 21 ఫిబ్రవరి 2026

పేజీలు 8


### కర్నూలులో ఐఐఐటిడిఎం స్థాపన

# దినోత్సవ వేడుకలు




**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, డిజైన్‌అండ్ మాన్యు ఫ్యాక్చరింగ్, కర్నూలు (ఐఐఐటిడిఎంకర్నూలు) తన స్థాపన దినోత్సవాన్నివిద్యార్థులు,అధ్యాపకులు మరియు సిబ్బంది సభ్యుల చురుకైన భాగస్వామ్యంతో ఎంతో ఉత్సాహంగా నిర్వహించింది. ఈ వేడుకలలో విద్య, పరిశోధన మరియు ఆవిష్కరణలలో రాణించడానికి సంస్థ యొక్క నిబద్ధతను ప్రతిబింబించే అనేక విద్యా మరియు సాంకేతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి రిజిస్ట్రార్ ఐ/సి డాక్టర్ జె. కృష్ణయ్య,డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి హాజరైయ్యారు.వేడుకలలో భాగంగా, పోస్టర్ ప్రెజెంటేషన్ పోటీని నిర్వహించారు. దీనిలో 39 మంది విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం వివిధ డొమైన్‌లలో వినూత్న ఆలోచనలు, పరిశోధన ఫలితాలు మరియు సృజనాత్మక పరిష్కారాలను ప్రదర్శించడానికి విద్యార్థులకు ఒక శక్తివంతమైన వేదికను అందించింది.అలాగే రెండు రౌండ్లలో ఆకర్షణీయమైన ఏఐ క్విజ్ పోటీని నిర్వహించారు. ఈ పోటీలలో పాల్గొన్న 62 మంది విద్యార్థులలో, 30 మంది విద్యార్థులు పోటీ ప్రాథమిక సెషన్ తర్వాత రెండవ రౌండ్‌కు అర్హత సాధించారు.

మిగతా 2లో

- రాత్రి ఏడు దాటిందంటే భయం..భయం
- ఎల్ఈడి లైట్ల వెలుగులో ఎదుటి వాహనాన్ని గుర్తించేదెలా..?
- కళ్లు పోతున్నాయి-నరకంగా మారిన రాత్రి ప్రయాణం
- భయాందోళనకు గురౌతున్న ప్రయాణికులు

### మృత్యుపాశాలుగా మారుతున్న

# ఎల్-ఈడి లైట్లు




ఎల్ఈడి బల్బులు



ఎల్ఈడి బలుబులతో నడుపుతున్న వాహనం( ఫైల్‌ఫోటో)

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** రాత్రి ఏడు గంటల తర్వాత వాహనాలు నడపాలంటే డ్రైవర్లు భయంతో ప్రాణాలు అరచేత పట్టుకుని వాహనాలు నడుపుతున్నారు. వాహనాలకు అమరస్తున్న మిరిమిట్లుగొలిపే ఎల్ఈడి లైట్లు రాత్రి పూట ప్రయాణాల్లో డ్రైవర్లు, ఇతర వాహనదారులకు తీవ్ర ప్రాణసంకటంగా మారుతున్నాయి. ముఖ్యంగా కంపెనీ ఇచ్చిన సాధారణ హ్యాలోజన్ లైట్ల కంటే అధిక వెలుతురు ఇచ్చే ఎల్‌ఈడి లైట్లను అదనంగా అమర్చుకోవడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు సరిగా కనబడక డ్రైవర్లు, తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. కళ్లు తాత్కాలికంగా కనిపించకపోవడమే కాకుండా ఘోర ప్రమాదాలకు దారి తీస్తోందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎదురుగా వచ్చే హై ఇంటెన్సిటీ ఎల్ఈడి కాంతి నేరుగా కళ్లపై పడడం దాని వల్ల డ్రైవర్లకు కొన్ని సెకన్ల పాటు ఏమీ కనిపించదు. మోటారు వాహనాల చట్టప్రకారం హెడ్ లైట్లకు 70వాట్ల కంటే ఎక్కువ పవర్, లైట్లకు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ ఉండాలనే నిబంధన ఉన్నప్పటికీ చాలామంది వీటిని పట్టించుకోవడం లేదు.

మిగతా 2లో



### ప్రారంభమైన అహోబిలేశుని

# బ్రహ్మోత్సవాలు



2 లో

ఉత్సవ మూర్తులకు పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

### మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ పై

# విస్తృత అవగాహన కల్పించాలి

- అసలు చెల్లిస్తే వడ్డీ మాఫీకి సీఎం అంగీకారం
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రవేశపెట్టిన మన మిత్ర వాట్సప్ గవర్నెన్స్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

మిగతా 2లో




సమీక్షలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్, ఏపి ఎస్‌పిడిసిఎల్ ఎస్ఈ



ఉసేన్ బాషా (ఫైల్ ఫోటో)

# విద్యార్థిది హత్యా..?ఆత్మహత్యా..?

- హత్యకు ప్రేమ వ్యవహారమే కారణమా..?
- రైల్వే ట్రాక్ పై విద్యార్థి మృతి పై పలు అనుమానాలు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగర శివారున గుత్తి పెట్రోల్ బంకు సమీపంలో రైల్వే ట్రాక్‌పై గుర్తుతెలియని వ్యక్తి గురువారం మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే. అయితే ఇది ఆత్మహత్య కాదు హత్య చేశారని మృతుడి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే నంద్యాల జిల్లా గడివేముల మండలం మంచాలకట్ట గ్రామానికి చెందిన ఉసేన్ బాషా(22)అనే విద్యార్థి అనుమానస్పదంగా మృతిచెందిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది.మంచాలకట్టకుచెందిన తండ్రి ఉసేన్‌వలి, తల్లి రమిజాబీలకు పెద్ద కుమారుడైన ఉసేన్ బాషా నగరంలోని సాయికృష్ణ డిగ్రీ కాలేజీలో హాస్టల్‌లో ఉంటూ డిగ్రీ రెండో సంవత్సరం చదువుతున్నాడు. అయితే ఉసేన్ బాషా కాలేజీలో ఓ అమ్మాయిని ప్రేమించాడని అమ్మాయి తరపున బంధువులు అమ్మాయి ఫోన్ ద్వారా ఉసేన్ బాషకు మెసేజ్ పెట్టి నగరంలోని గణేష్ నగర్‌లోని ఓ కంపెనీ ఆఫీస్‌కు పిలిపించుకున్నట్లు తల్లి దండ్రులు తెలిపారు. అక్కడే తన కుమారుడిని చితకబాది మూడురోజుల తర్వాత తన కుమారుడి ఫోన్ ద్వారా నన్ను కూడా పిలిపించుకుని నాపై కూడా

మిగతా 2లో



రైల్వే ట్రాక్‌పై పడి ఉన్న ఉసేన్ బాషా మృతదేహం

# మృత్యుపాశాలుగా మారుతున్న ఎల్ఈడి లైట్లు

(మొదటి పేజీ తరువాయి)

సెంట్రల్ మోటారు వెహికల్ రూల్స్ (సిఎంవిఆర్)ప్రకారం కంపెనీ డిజైన్ చేసినవి కాకుండా అదనంగా అమర్చే ఎల్ఈడిలు కచ్చితంగా చట్ట విరుద్ధం. వీటివల్ల ఎదుటి వారికి 8మీటర్ల దూరం వరకు ఇబ్బంది కలగకూడదని నిబంధనలు చెబుతున్నాయి. ఆర్టీఓ, పోలీస్ అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల వాహనదారులు ఇష్టారాజ్యంగా ఈ లైట్లను వాడుతున్నారని ఎప్పటికప్పుడు తనిఖీలు లేకపోవడం వల్లే సమస్య తీవ్రమవుతుందని డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈలైట్లను వాడుతున్న వాహనదారులకు ప్రత్యేక అవగాహన నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న లైట్లను తొలగించాలని పలువురు వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే భారీగా జరిమానాలు విధించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

★ రక్షణ చర్యలు తీసుకోవాలి

★ రాత్రి సమయాల్లో ఎప్పుడూ లోభీమ్(నిబంధనల మేరకు ఉండే లైట్లను) వాడాలి

★ నిబంధనలకు విరుద్ధంగా ఉండే ఎక్స్‌ట్రా ఫోకస్ లైట్లు, అనధికారిక ఎల్ఈడి బల్బులను తొలగించాలి

★ అధికారులు నిరంతరం తనిఖీలు చేపట్టి అధిక కాంతిని విరజిమ్మే వాహనదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**రాత్రి పూట ప్రయాణాల్లో తీవ్ర ఇబ్బందులు : మద్దిలేటి, డ్రైవర్ :** రాత్రి పూట ప్రయాణించేటప్పుడు ఎల్ఈడి బల్బుల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. అధిక వెలుతురు ఇచ్చే ఎల్ఈడిలను అదనంగా అమర్చుకోవడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు సరిగా కనిపించడం లేదు. ఒక్కోసారి కొన్ని సెకన్ల పాటు ఏమీ కనిపించడం లేదు.

**అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి : మల్లయ్య, డ్రైవర్ :** ప్రతిరోజు అధికారులు ఇలాంటి బల్బులు వాడుతున్న వారిపైన చర్యలు తీసుకోవాలి. ఈ బల్బులు వాడితే పెద్దమొత్తంలో జరిమానాలు విధిస్తే తప్ప మార్పు రాదు. అధికారులు ప్రత్యేకమైన అవగాహన సదస్సులు నిర్వహించాలి. అప్పుడే చాలా వరకు ఎల్ఈడి బల్బుల వాడకం తగ్గుతుంది.

## ప్రారంభమైన అహోబిలేశుని బ్రహ్మోత్సవాలు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన ఎగువ అహోబిలంలో శుక్రవారం బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉత్సవమూర్తి విశ్వక్సేనుని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించి సిల్వర్ కుత్తు ఉత్సవం నిర్వహించారు. అహోబిలం 46వ పీఠాధిపతి శ్రీవన్ శ్రీ రంగనాథ యతీంద్ర మహదేశికన్ సమక్షంలో చీఫ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ వి ఎల్ ఎన్ రామానుజన్ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు వైభవంగా నిర్వహిస్తున్నారు.

## మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌పై విస్తృత అవగాహన కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి)

కె విజయానంద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాట్సప్ గవర్నెన్స్‌పై ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారా ప్రతిఒక్కరూ ఆ సేవలను వినియోగించుకునేలా కృషి చేయాలన్నారు. అలాగే ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా ఎన్ఎస్ఎఫ్డిసి, ఎన్ఎస్ఎకెఎఫ్డిసి పథకాల కింద వాహనాల కొనుగోలు, స్వయం ఉపాధి కోసం రుణాలు తీసుకున్న లబ్దిదారులు ఏప్రిల్‌లోగా అసలు చెల్లిస్తే వారికి వడ్డీ మాఫీ చేసేందుకు సిఎం అంగీకరించారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతకుముందు యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఏపి ఎస్‌పిడిసిఎల్ ఎస్ఈ ప్రదీప్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రూ.1కోటి.95 లక్షలతో 13గ్రామాలలో అభివృద్ధి పనులు ప్రారంభం



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్దకడుబూరు మండలంలోని 13గ్రామాలలో 29అభివృద్ధి పనులు సిమెంటురోడ్లు డ్రైనేజీలు వంటి నిర్మాణం పనులకు గాను జాతీయ గ్రామీణా ఉపాధి హామీ పథకం కింద రుఒక కోటి (1.95)తొంబై ఐయిదు లక్షలు రూపాయలు నిధులు మంజూరైన నట్లు మండల పంచాతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ మల్లయ్య శుక్రవారం విలేకరులకు తెలిపారు. అలాగే మండలంలోని గవిగట్టు గ్రామంలో మొత్తం 2వర్కులుకు గాను రూ10.లక్లలు. హెచ్. మురువణీ -2వర్కులు హనుమాపురం. 2వర్కులు. హులికన్వి - 1 వర్క్ జాలవాడీ -1వర్క్. కల్లుకుంట-1. కంభళదహాల్-4వర్కులు. పెద్దకడబూరు-5వర్కులు. రంగాపురం-3 రాగిమాన్ దొడ్డి-1. పీకలబెట్టా-2. ముచ్చిగేరి-2చిన్నతుంభళం - 3వర్కులకు నిధులు కేటాయించడం జరిగిందని, పనులు కూడా తవ్వరలోనే పూర్తి చేస్తామని అయన తెలిపారు.

## ఏపీ మోడల్ స్కూల్ లో ఆరో తరగతి ప్రవేశాల కొరకు దరఖాస్తుల ప్రారంభం

**గడివేముల మేజర్ న్యూస్ :** గడివేముల ఏపీ మోడల్ స్కూల్ లో 2026 -27 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతి ప్రవేశాల కొరకు నోటిఫికేషన్ విడుదల అయిందని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శైలజ అన్నారు. ఐదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలనిఈనెల23వ తేదీ నుండి మార్చి నెల 31వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. దరఖాస్తు రుసుము ఓసి, బిసి విద్యార్థులకు 20 అలాగే ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు 125 రూపాయలు ఉంటుందని అన్నారు. దరఖాస్తు చేసుకోబోయే అభ్యర్థులు సంబంధిత వెబ్సైట్లను సందర్శించి సకాలంలో దరఖాస్తు చేసుకోవాలని ఆమె అన్నారు.

## నేడు మండలంలో విద్యుత్ కోత

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** ఉయ్యాలవాడ సబ్ స్టేషన్ పరిధిలో పనుల మరమ్మత్తులలో భాగంగా 3వ శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ కోతవిధిస్తున్నట్లుట్రాన్స్‌కో ఏఈ హుస్సేన్ బాషా తెలిపారు. విషయాన్ని గమనించాలన్నారు.

# కర్నూలులో ఐఐఐటిడిఎం స్థాపన దినోత్సవ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

**ఏ ఐ క్విజ్ విజేతలు :** 1వ బహుమతి ఆర్యన్ కుమార్, 2వ బహుమతి ధ్రువ్ సింగ్ , 3వ బహుమతి ఆర్యన్ విజేతలుగా నిలిచారు. ఫైస్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో విద్యార్థులలో పెరుగుతున్న ఉత్సాహం మరియు అవగాహనను ఈ పోటీ ప్రతిబింబించింది. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఐ /సి డాక్టర్ జె. కృష్ణయ్య, ప్రసంగిస్తూ ఫౌండేషన్ దినోత్సవం సందర్భంగా ఇన్స్టిట్యూట్ యొక్క అన్ని ఉద్యోగులను హృదయపూర్వకంగా స్వాగతించారు. ఇన్స్టిట్యూట్ యొక్క స్థిరమైన వృద్ధి మరియు అభివృద్ధికి అధ్యాపకులు మరియు సిబ్బంది సభ్యులు చేసిన విలువైన సహకారాన్ని ఆయన గుర్తించి అభినందించారు. అలాగే భారతదేశ క్షిపణి సామర్థ్యాలను బలోపేతం చేయడంలో ఆయన చేసిన విశేష కృషికి డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్.మూర్తి ముఖ్యఅతిథిని ప్రశంసించారు, ఇది రక్షణ రంగంలో ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తికి ప్రతీక. రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (డి అర్ డి ఓ )కి 35 సంవత్సరాలకు పైగా ముఖ్య అతిథి చేసిన విశిష్ట సేవను ఆయన ప్రశంసించారు. గౌరవనీయ ప్రధానమంత్రి ఆత్మనిర్భర్ భారత్ మరియు విక్షిత్ భారత్ 2047 దార్శనికతను సాకారం చేయడంలో దేశానికి మద్దతు ఇవ్వడానికి వివిధ రంగాలలో కృత్రిమ మేధస్సును సమగ్రపరచాలని ఆయన విద్యార్థులు మరియు ఉద్యోగులను ప్రోత్సహించారు.

**ముఖ్య అతిథి ప్రసంగం మరియు సత్కారం :** కార్యక్రమంలో ముఖ్య అతిథి, పూణేలోని డిఫెన్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్ టెక్నాలజీ వైస్ ఛాన్సలర్ మరియు డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ మాజీ డైరెక్టర్ జనరల్ (క్షిపణి , వ్యూహాత్మక వ్యవస్థలు) డాక్టర్ బి.హెచ్.వి.ఎస్. నారాయణ మూర్తి, స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు. అతి తక్కువ సమయంలోనే సుసంపన్నమైన ప్రయోగశాల మౌలిక సదుపాయాలను స్థాపించినందుకు ఆయన కర్నూలులోని ఐఐఐటిడిఎం ను అభినందించారు. ఈ సంస్థ త్వరలో దేశంలోని ప్రముఖ సంస్థలలో ఒకటిగా అవతరిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. దేశానికి తన 35 సంవత్సరాల అంకితభావంతో చేసిన సేవ నుండి, భారతదేశ రక్షణ రంగంలో వేగవంతమైన పురోగతిని ఆయన హైలైట్ చేశారు. పెరిగిన రక్షణ బడ్జెట్ భారతదేశం రక్షణ పరికరాల తయారీలో ప్రపంచ నాయకుడిగా ఎదగడానికి మార్గం సుగమం చేస్తోందని, తద్వారా దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందని ఆయన పేర్కొన్నారు. భారతదేశం ప్రధానంగా సేవా ఆధారిత ఆర్థిక వ్యవస్థ కంటే సాంకేతికంగా అభివృద్ధి చెందిన ఉత్పత్తి-తయారీ దేశంగా మారే దిశగా క్రమంగా పరివర్తన చెందుతోందని ఆయన నొక్కి చెప్పారు. ఆయన ప్రసంగం తర్వాత, గౌరవనీయులైన డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి మరియు రిజిస్ట్రార్ ఐ/సి డాక్టర్ జె. కృష్ణయ్య, ముఖ్య అతిథిని దేశానికి ఆయన చేసిన విశిష్ట సేవకు మరియు వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినందుకు గౌరవం మరియు కృతజ్ఞతా చిహ్నంగా శాలువా మరియు జ్ఞాపికతో సత్కరించారు. ఉద్యోగుల గుర్తింపు సంస్థలో ఐదు సంవత్సరాల అంకితభావ సేవలను విజయవంతంగా పూర్తి చేసిన ఉద్యోగులను గుర్తించే ప్రత్యేక కార్యక్రమంతో వేడుకలు ముగిశాయి. వారి నిబద్ధత మరియు సహకారానికి చిహ్నంగా కృతజ్ఞతాపూర్వకంగా సత్కరించారు.

# విద్యార్థిది హత్యా..?ఆత్మహత్యా..?

(మొదటి పేజీ తరువాయి)

అక్కడే తన కుమారుడిని చితకబాది మూడు రోజుల తర్వాత తన కుమారుడి ఫోన్ ద్వారా నన్ను కూడా పిలిపించుకుని నాపై కూడా దుర్భాషలాడి దాడి చేశారన్నారు. నీ కుమారుడిని తీసుకుని ఊరు వెళ్లకపోతే చంపేస్తామని బెదిరించారని , దీంతో నేను నా కుమారుడితో కలిసి మంచాలకట్ట గ్రామానికి వెళ్లామన్నారు. రెండ్రోజులుగా నాకుమారుడునాతో పాటు ఇంట్లోనే ఉన్నాడని, మూడురోజుల క్రితం ఇంట్లో చెప్పకుండా బయటకు వచ్చాడని తెలిపారు. తిరిగి రాకపోవడంతో స్థానిక గడివేముల పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు



ఉసేన్ బాషా మృతదేహం వద్ద బంధువులు

నమోదు చేయించామన్నారు. అయితే గురువారం సాయంత్రం స్థానిక పోలీసుల ద్వారా తమ గ్రామంలో ఉన్న వారికి మృతుడు మీ గ్రామానికి చెందిన వాడేనా అని సమాచారం అందించారన్నారు. అప్పుడు గుర్తించి మేము కర్నూలుకు వచ్చి చూసేసరికి మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారన్నారు. తన కుమారుడు ఆత్మహత్య చేసుకునేంత పిరికివాడు కాదని, హత్య చేసి రైల్వే పట్టాలపై పడేశారని మృతుడి తల్లిదండ్రులు రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు హత్యా..ఆత్మహత్యా..అన్న కోణంలో విచారణ జరుపుతున్నామని, ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తే అక్కడికి ఈ కేసును బదలాయిస్తామని రైల్వే పోలీసులు తెలిపారు. పోలీసుల విచారణంలో ఉశేన్ బాషాది హత్యా... ఆత్మహత్యా అనే విషయం తెలియాల్సి ఉంది.

## వైభవంగా పంచముఖి ఆంజనేయస్వామి విగ్రహ, ధ్వజస్థంభ ప్రతిష్ఠ



**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని గంజహళ్లి రోడ్డులో శుక్రవారం పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహప్రతిష్ట ధ్వజస్థంభ ప్రతిష్ట మహాగణపతి, సుబ్రమాణ్యం, నాగదేవతలు, నిభిశిల ప్రతిష్టకార్యక్రమం భక్తులు వైభవంగా నిర్వహించారు. గత మూడు రోజులుగా పండితులు శాస్త్రోక్తంగా పూజలు, యాగాలు, యజ్ఞం నిర్వహించారు. అనంతరం పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టపనను వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి గోపూజ, మహాగణపతి హోమం, రక్షోజ్ఞహోమం, మహానైవేధ్యం, ఆఖండ జ్యోతిప్రజ్వలన, ప్రతిష్టా మూర్తుల అభిషేకం. జలాధివాసం, ధాన్యాధివాసం. ప్రతిష్ట మూర్తులకు పంచసుక్తాభిషేకం, సుబ్రమణ్య, నాగదేవతల మూలమంత్రాది హోమం నరసింహసుదర్శన హోమం గ్రామోత్సవం సాయంత్రం ధాన్యధివాసం, పుష్పాదివాసం, వస్త్రధివాసం, మహామంగళ హారతి, అనంతరం స్వాముల వారి విగ్రహం ప్రతిష్ట యంత్రప్రతిష్ట శిఖర, ధ్వజస్థంభ శీతలాదుర్గ బోడ్డురాయి ప్రాణప్రతిష్ట



కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రతిష్టకార్యక్రమంకు గోనెగండ్లనుంచే కాక చుట్టుపక్కల పలు గ్రామాల నుంచి పెద్దఎత్తున భక్తులు హజరయ్యారు. అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమం చేపట్టారు. సాయంత్రం భజన నిర్వహించారు.

## కొనసాగుతున్న సహకార సంఘం ఉద్యోగుల నిరవధిక సమ్మె

**బనగానపల్లెరూరల్‌మేజర్, న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘం ఉద్యోగుల యూనియన్ ఐక్య వేదిక ఆదేశాల మేరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రాథమిక వ్యవసాయ సంఘం ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో ఐదవ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు బనగానపల్లె బ్రాంచ్‌కు అనుసంధానంగా ఉన్న భానుముక్కల, టంగుటూరు, నందవరం ఉద్యోగులు టంగుటూరు పి.ఎ.సి. ఎస్ ఇంచార్జి బాణా లక్ష్మికాంత రెడ్డికి సమ్మె నోటీసును అందజేశారు. సి.ఈ.ఒలు ఎస్. అబ్దుల్ మునఫ్, దస్తగిరి, గణమద్దిలేటి, ఎ.ఈ.ఒలు డి.ఎం.డి షామీర్, మాధవ రెడ్డి, సురేంద్రనాథ రెడ్డి, శివారెడ్డి, మహేంద్ర రెడ్డి, మహేశ్వర రెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ అమీనా, అటెండర్ హుసేన్ వలి పాల్గొన్నారు.



# పరివర్తన లైఫ్ సెంటర్ కు తీరిన నీటి కష్టాలు

**-మాట ఇస్తే వెనక్కి తగ్గేది లేదు: ఎన్ ఎం డి ఫయాజ్**

**-నెల రోజుల లోనే నీటి సమస్యకు పరిస్కారం చూపిన ఎన్ ఎం డి ఫయాజ్**

**-బోర్ వెల్ ను ప్రారంభించిన యువనేత ఎన్ఎండి ఫయాజ్**

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** స్థానిక 38వ వార్డు ఎస్ఆర్బీసీ రోడ్డులోని పరివర్తన లైఫ్ సెంటర్‌కు శాశ్వత నీటి వసతి కల్పించేందుకు ఏర్పాటు చేసిన బోర్ వెల్ ను రాష్ట్ర తెలుగుదేశం యువ నాయకుడు ఎన్ఎండి ఫయాజ్ శుక్రవారం ప్రారంభించారు. సుదీర్ఘ కాలంగా ఎదురుచూస్తున్న నీటి సమస్యను నెల రోజుల్లోనే పరిష్కరించి, సేవా కేంద్రానికి అండగా నిలిచారు.



**సేవా సంస్థలకు అండగా ఉంటాం:** ఎన్ ఎం డి ఫయాజ్ ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని, ముఖ్యంగా ఇలాంటి సేవా సంస్థలకు అవసరమైన కనీస సదుపాయాలను కల్పించడం టీడీపీ బాధ్యత అని పేర్కొన్నారు. లైఫ్ సెంటర్‌లోని వందలాది మందికి ఈ బోర్ వెల్ ద్వారా శుద్ధమైన నీటి సౌకర్యం లభించడం సంతోషకరమన్నారు. మాట ఇస్తే వెనక్కి తగ్గేది లేదు: అబ్రహం లింకన్ పరివర్తన లైఫ్ సెంటర్ నిర్వాహకుడుఅబ్రహంలింకన్ మాట్లాడుతూ "ఈ సమస్య పరిష్కారం కోసం ఎందరినో కలిశాం. కానీ ఎన్ఎండి కుటుంబ సభ్యుల దృష్టికి తీసుకెళ్లిన నెల రోజుల్లోనే మా కష్టాలు తీర్చారు. వారి సేవా దృక్పథం అభినందనీయం" అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు ఎం.ఆర్.రెడ్డి, మాజీ కౌన్సిలర్ మిద్దె చిన్న హుసేని, బండి సాలమ్మ, 38వ వార్డు టీడీపీఅధ్యక్షులు మరియు ఇన్‌ఛార్జి దేరెడ్డి శివనాగిరెడ్డి, సుంకయ్యతో పాటు పెద్ద ఎత్తున టీడీపీ కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**-జెఎస్‌డబ్ల్యూసి ఎస్ ఆర్ హెడ్ రవికుమార్**

**గడివేముల మేజర్ న్యూస్:** విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలని జె ఎస్ డబ్ల్యు హెచ్ ఆర్ హెడ్ బాబు,సిఎస్ ఆర్ హెడ్ రవికుమార్ అన్నారు. శుక్రవారం జెఎస్డబ్ల్యు సిమెంట్స్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏపీ మోడల్ స్కూల్, కేజీబీవీ స్కూల్, జడ్పీహెచ్ స్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మోటివేషనల్ క్లాసులను ఏర్పాటు చేశారు. ఈ మోటివేషనల్ క్లాసులకు ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ సైకాలజీ డాక్టర్ లక్ష్మణ్ పదవ తరగతి విద్యార్థులకు రాబోయే పరీక్షల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు పరీక్షలు రాసే సమయంలో ఎలాంటి ఒత్తిడిలకు గురికాకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని, 10 సంవత్సరాలు ఎన్నో కష్టాలను భరించి మనలను చదివించిన మన తల్లిదండ్రులకు మనమిచ్చే గొప్ప కానుక మన విజయమేనని వారు అన్నారు. పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించినప్పుడు ఆ తల్లిదండ్రుల ముఖంలో కనిపించే ఆనందానికి




అవధులు ఉండవని, పాఠాలు బోధించిన టీచర్లకు, అష్ట కష్టాలు పడి చదివించిన తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకు వచ్చినందుకు గ్రామస్తులు ఎంతో ఆనంద పడతారని అన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరు ఎదుగుదలకు, ఉన్నత స్థానాలకు ఎదగడానికి, మంచి ఉద్యోగాలు చేయడానికి, ఏ రంగంలోనైనా రాణించడానికి చదివే ప్రాధాన్యమని, ప్రతి ఒక్క విద్యార్థి అది దృష్టిలో ఉంచుకొని బాగా చదువుకొని గొప్ప మార్కులు సాధించుకోవాలని అన్నారు. మండల విద్యాధికారులు సుబ్బరామిరెడ్డి, రాజేంద్ర ప్రసాద్, రిటైర్డ్ హెడ్మాస్టర్ విక్టరీ ఇమ్మానియేల్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలలో సొంతఆదాయ వనరుపై దృష్టి పెట్టాలి-ఎంపీడీఓ

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో సొంత ఆదాయ వనరుపై సచివాలయం అధికారులు దృష్టి పెట్టాలని ఎంపీడీఓ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్ నందు పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించిన అధికారులు ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలలో సొంత ఆదాయ వనరుపై దృష్టి సారించాలని సచివాలయం అధికారులకు సూచించారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు తమ సొంత అవసరాల కోసం ఇంటిపన్నులు, ఆస్తిపన్ను,వాటర్ పన్ను,వృత్తి పన్ను,ఖాళీ స్థలాల పన్ను,పన్నేతర రుసుములు పై దృష్టి పెట్టాలని,సొంతఆదాయం ప్రభుత్వ గ్రాంట్ల పై ఆధారపడకుండా స్వతంత్రంగా గ్రామబివృద్ధికి తోడుపడ్తాయని,అవిధంగా గ్రామ సచివాలయం అధికారులు దృష్టిపెట్టాలని ఎంపీడీఓ రాణెమ్మ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ రాణెమ్మ,డిప్యూటీ ఎంపీడీఓ మహేశ్వరి, ఆయా గ్రామ పంచాయతీ సచివాలయం అధికారులు పాల్గొన్నారు.




# ఆటో యూనియట్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**కొలిమిగుండ్ల,మేజర్‌న్యూస్‌:** ఏఐటియుసి మండల అధ్యక్షుడు మహేష్ ఆధ్వర్యంలో ఆటో యూనియన్ సంఘ సభ్యులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు మరియు కార్మికులు అనేక ఆర్థిక, సామాజిక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పెరుగుతున్న ఇంధన ధరలు, వాహన రుణ భారం, అనారోగ్య సమస్యలు ప్రమాద భీమా లేమి వంటి కారణాల వల్ల వారి జీవనం కష్టసాధ్యమైందని పేర్కొన్నారు. అందువల్ల ప్రభుత్వం వెంటనే ఆటో కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆరోగ్య భీమా సౌకర్యం ప్రమాద భీమా మరియు పరిహారం వృద్ధాప్య ఫించన్ పిల్లల విద్యా సహాయం అత్యవసర ఆర్థిక సహాయం వంటి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశం ముగిసిన అనంతరం ఈ నెల 26తేదీ గురువారం జర గబోయే ప్రథమ మండల మహా సభను జయప్రదం చేయాలని పిలుపునియ్యడం జరిగింది. సమావేశంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు చంటి, ఉపాధ్యక్షుడు శ్రీరంగ, కార్యదర్శి కంబగిరి స్వామి, ట్రెజరర్ రాజు, సుబ్రహ్మణ్యం ఆచారి, రామయ్య, సురేష్, పలువురు ఆటో యూనియన్ సభ్యులు పాల్గొని తమ సమస్యలను వెల్లడించారు. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

# ఉపాధి పథకం ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గోనెగండ్ల మండల పరిధిలోని ఐరన్బండ గ్రామంలో ఉపాధి పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న బోయ నీలకంఠ(22) శుక్రవారం తెల్లవారుజామున చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు నీలకంఠ టీడీపీ కార్యకర్తగా కొనసాగుతూ ఉపాధి పథకంలో పనిచేస్తు జీవనం సాగిస్తున్నాడు. మృతుడికి తల్లిగోపాలమ్మ, తండ్రి లింగన్న ఉన్నారు. వీరికి మూడు ఎకరాల పొలం ఉంది. గత కొంత కాలంగా టీడీపీ కార్యకర్తగా పార్టీకి కోసం పనిచేస్తు ఉపాధి పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా కొన సాగుతున్నాడు. నీలకంఠకుఈ నెల6వ తేది నుంచి జ్వరం వచ్చింది. స్థానిక వైద్యుల దగ్గర చికిత్స చేయించినప్పటికి వ్యాధి నయం కాలేదు. దీంతోమెరుగైన వైద్యం కోసం కర్నూలుకు 12వతేది వెళ్లారు. అక్కడ వైద్యం చేయించిన ప్పటకి వ్యాధి నయ ం కాలేదు. రక్త హీనత కారణంగా కొలుకోలేక శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఉపాధి సిబ్బంది ఎంపీడీవో మణిమంజరి, సీఈటీఏ బషీర్ ఏపీఎం, దహనసంస్కారాలకు రూ.22వేలు మృతుని కుటుంబసభ్యులకు అందజేశారు. అలాగే మండల టీడీపీ నాయకులు తిరుపతయ్యనాయుడు, నజీర్సాహెబ్, బేతాలబడేసా, రామాంజినేయులు, ఐరన్బండ బాపా, మహలహంతులా, రమణ చౌదరి తమవంతు సహాయంగా దహనసంస్కారాలకు రూ. 10వేలు అందజేశారు.

# నేడు వెల్దుర్తిలో విద్యుత్ నిలిపివేత

**వెల్దుర్తి మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు.

**ప్రమాదాల నివారణకే ఈ చర్య:** పాత బస్టాండ్ సమీపంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు భూమికి తక్కువఎత్తులోఉండటంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని టధికారులు గుర్తించారు. ప్రజల భద్రతదృష్ట్యా,ఆట్రాన్స్‌ఫార్మర్లనుపైకిలేపికొత్తగానిర్మించినదిమ్మెలపై అమర్చనున్నారు.

**సరఫరా నిలిచిపోయే సమయం:** శనివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఈ మరమ్మత్తు పనులు కొనసాగుతాయి.

**ప్రభావిత ప్రాంతాలు:** ఎమ్మార్వో ఆఫీస్, ఎంపీడీఓ ఆఫీస్, సీఐ ఆఫీస్ ప్రాంతాలు. స్టేట్ బ్యాంక్ మరియు ఆంధ్రా బ్యాంక్ పరిసరాలు. పాత బస్టాండ్ ఏరియా, రైల్వే స్టేషన్ సందు. ఈ పనుల దృష్ట్యా వినియోగదారులు, కార్యాలయ సిబ్బంది గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఏఈ కోరారు.

# డిఈవో ఆకస్మిక తనిఖీ



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈఓ జనార్దన్ రెడ్డి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** మండలంలోని ఆర్ కృష్ణాపురం బాచేపల్లి గ్రామాలలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను డిఇఓ జనార్దన్ రెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థుల స్టడీ అవర్ పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉండకూడదని సూచించారు. పాఠశాల ముస్తాబు కిట్స్ ఉపయోగించుకొని పరిశుభ్రంగా ఉండాలన్నారు. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించాలని ఆయన సూచించారు. ఆయనతోపాటు పాటు అసిస్టెంట్ కమిషనర్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ రఘు రాం రెడ్డి ఉన్నారు.

# స్వంత నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందాలి

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** ప్రతిగ్రామ పంచాయతీ గ్రామాలలోని ఆదాయవనరులను సమకూర్చుకొని స్వంతంగా గ్రామాభిచెందాలని ఎంపీడీవో మణిమంజరి, డిప్యూటీ ఎంపీడీవో అనంతశయన, శశికళ కోరారు. శుక్రవారం మండల కేంద్రమైనగోనెగండ్లలోని ఎంపీడీవో సమావేశం భవనం నందు గ్రామ పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లకు ఒక్కరోజు శిక్షాణ తరగత లు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ఇంటి పన్ను, దుఖానాల పన్ను, నీటి పన్నులు సక్రమంగా వసూళ్లు చేసుకొని గ్రామాభివృద్ధి పనులకు ఖర్చు చేయాలని సూచించారు. అలాగే పంచాయతీ కి ఆదాయం తీసుకువచ్చే ఇతర అంశాలను పరిగణలోకి తీసుకొవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిప్యూటీ ఎంపీడీవో అనంతశయన

# పంచాయతీ సిబ్బందికి ఓఎస్ఆర్‌పై ఒకరోజు శిక్షణ



**పాములపాడు మేజర్ న్యూస్:** మండలంలోని పంచాయతీ కార్యదర్శులు మరియు డిజిటల్ అసిస్టెంట్లకు స్వంత వనరుల ఆదాయం పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం వార్షిక కార్యాచరణ ప్రణాళిక 2025-26లో భాగంగా స్వర్ణ పంచాయత్ పోర్టల్‌కు అనుసంధానంగా చేపట్టారు. ఎంపీడీవో చంద్రశేఖర్ అధ్యక్షతన ఎంపీపీ సమావేశ మందిరంలో జరిగిన ఈ శిక్షణలో గ్రామ పంచాయతీల ఆర్థిక స్థిరత్వాన్ని పెంపొందించడం, స్థానిక ఆదాయ వనరుల వినియోగాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా అధికారులు అవగాహన కల్పించారు. డిప్యూటీ ఎంపీడీవో ఎం.సులోచన, డిప్యూటీ ఎంపీడీవో (ఎస్‌జీఎస్‌డబ్ల్యూ) తిరుపాలు కార్యక్రమంలో పాల్గొన్నారు. మాస్టర్ ట్రైనర్ శ్రీ అబ్దుల్ సలాం ఆదాయ వనరులు, ఉత్తమ పద్ధతులు, పోర్టల్ వినియోగ విధానం మరియు స్థానిక ఆదాయం పెంపు చర్యలపై వివరించారు. శిక్షణలో పాల్గొన్న సిబ్బంది చురుకుగా చర్చల్లో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. పంచాయతీల ఆర్థిక బలోపేతానికి శిక్షణలో నేర్చుకున్న అంశాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులు సూచించారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న డి.ఎస్.పి

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** పవిత్ర రంజాన్ మాసంలోఉపవాసాన్ని ముగించే సమయంలో పంచే పవిత్ర భోజనం ఇఫ్తార్ విందు. ఇది మత సామరస్యం, సోదర భావాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ కార్యక్రమానికి ఆళ్లగడ్డలో ముస్లిం పెద్దల ఆహ్వానం మేరకు శుక్రవారం ఆళ్లగడ్డ డిఎస్పి కె. ప్రమోద్ గారు ఆళ్లగడ్డ పట్టణ కేంద్రంలోని పాత మసీద్ వద్ద ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ మున్సిపాలిటీ కౌన్సిలర్ షేక్ హుస్సేన్ బాష పాల్గొన్నారు.



# అమృతవల్లి అమ్మవారికి నవ కలశ తిరుమంజనం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** అమృతవల్లి అమ్మవారికి ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు అర్చక బృందం శుక్రవారం నవ కలశ తిరుమంజనం నిర్వహించారు. శ్రీ అహోబిల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు ముందుగా వచ్చే శుక్రవారమును సంవత్సరపు చివరి శుక్రవారంగా పరిగణిస్తారు. అందువలన దిగువ అహోబిలం ఆలయంలో శ్రీ అమృతవల్లి అమ్మవారికి విశేష నవ కలశ తిరుమంజనం నిర్వహించారు. సాయంకాలం మంగళగిరి ప్రభలో ఆలయ మాడవీధుల గుండా ఉత్సవం,విశేష నాదస్వర కచేరి నిర్వహించారు. ఈ సందర్భంగా పురస్కరించుకొని శ్రీ అమృతవల్లి అమ్మవారి తిరుమంజనం కార్యక్రమంలో గంగుల ప్రభాకర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయన వెంట ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, నా సారీ వెంకటేశ్వర్లు,వైస్ ఎంపీపీ నా సారీ ప్రసాద్, న్యాయవాది అశ్వర్థరెడ్డి తదితరులు ఉన్నారు.



అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి


# పెండింగ్ బిల్లులను త్వరగా చెల్లించాలి

ద్వామా పిడి సూర్యనారాయణ

**పాములపాడు,మేజర్ న్యూస్ :** మినీ గోకులం ప్రాజెక్టుకు సంబంధించిన పెండింగ్ బిల్లులను లబ్ధిదారులకు త్వరగా చెల్లించాలని ద్వామా పీడీ సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.మినీగోకులం షెడ్లకు సంబంధించిన పెండింగ్ బిల్లుల గురించి మాట్లాడుతూ, ఆయన పశువైద్యులు, ఉపాధి సిబ్బందితో సమావేశంనిర్వహించారు.2018-19 ఆర్థికసంవత్సరంలో మండలంలో 216 మంజూరు చేయబడ్డాయి. వారి గురించి విచారించగా, 41 మంది లబ్ధిదారులకు చెల్లింపులు పెండింగ్‌లో ఉండగా, ఇటీవల ముగ్గురికి చెల్లింపులు జరిగాయని సమాధానం వచ్చింది. ఇంకా 38 పనులకు ఇంకా ఎందుకు పెండింగ్‌లో ఉందని ప్రశ్నిస్తూ, ఆయా గ్రామాలను సందర్శించి, నిర్మాణాలను పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడి, నిర్మాణాలు పూర్తయితే వెంటనే చెల్లింపులు జరిగేలా చూసుకోవాలని వివరించారు. నిర్మాణాలు పూర్తయిన వారికి వెంటనే బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కూడా ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ చంద్రశేఖర్, పశువైద్యులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే బీవీకు కృతజ్ఞతలు



**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు జూనియర్ సివిల్ కోర్టు ఏజీపీగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు, అడ్వకేట్ రషీదుల్లా నియామకం పట్ల ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వరరెడ్డికు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అడ్వకేట్ రషీదుల్లా, డీలర్ల సంఘం అధ్యక్షుడు సోమల గూడూర్ మహబూబ్ బాషాలు మాట్లాడుతూ మా కుటుంబంపై నమ్మకం ఉంచి, పార్టీలో పనిచేసిన వారికి సముచిత స్థానాన్ని కల్పించారని, ఎమ్మెల్యే బీవీ ఏజీపీగా అవకాశం కల్పించినందుకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని తెలిపారు. ఈ మేరకు పలువురు వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీలర్ అబ్బాస్, 35 షాప్ డీలర్ షహనాజ్ బేగం' సోమల గూడూర్ మైనార్టీ విభాగపు యువ నాయకులు అనుమాలిక్, అహమ్మద్,మాబు సాబ్ బడేవి, వెల్ఫేర్ సెక్రెటరీ సైనస్ బేగం, సమ్రిన్ ఎంబిబిఎస్ ,అజారుద్దీన్,అడ్వకేట్,రాస్తా షమీనా ఎస్జిటి టీచర్, కైఫ్ బిటెక్, రాస్తా సుభాన్, రస్తమాభి, ముస్విరా, షౌకత్ తదితరులు కుటుంబీకులు ఎమ్మెల్యే బీవీకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అవార్డుకు ఎంపికైన షాషావలి

**బనగానపల్లెమేజర్,న్యూస్:** నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గానికి చెందిన ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ వ్యవస్థాపకులు షేక్ షాషావలికి కడప జిల్లాలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న శ్రీ వాజ్‌పేయి అధ్వాని సేవా సంస్థ వ్యవస్థాపకులు పాలకొలను పీరారెడ్డి, పి.ఎస్ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 22న ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా షాషావలికి ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి అవార్డును అందివ్వనున్నారు.

# వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలం సంగాల గ్రామంలో శుక్రవారం శ్రీసుంకులమ్మ దేవి,శ్రీమారెమ్మ దేవిల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా వైభవంగా నిర్వహించారు. గ్రామంలో దేవత మూర్తుల విగ్రహాల ప్రతిష్టలో భాగంగా మూడురోజుల పాటు హోమ యాగాలు, గణపతి పూజ, మంగళహారతి, అమ్మవారి విగ్రహాలకు జాలాదివాసము, రాక్షబంధనము, విగ్రహాల గ్రామోత్సవం వంటి కార్యక్రమాలు నిర్వహించి న గ్రామస్తులు శుక్రవారం ఉదయం నుండే అమ్మవార్ల గుడి వద్ద భారీగా భక్తులు చేరుకొని, విగ్రహాల ప్రతిష్ఠకు సంబంధించిన పూజలు పురోహితులు పూజలు నిర్వహిం చి అనంతరం అశేష భక్త జన సమూహంలో అమ్మవార్ల విగ్రహాలను ప్రతిష్టించారు.



# రేపటి నుంచి గంజహళ్లి బడేసాహెబ్ ఉరుసు మహోత్సవం

-స్వామి వారి శాపంతో నేటికి పాలు అమ్మకాలు జరపని గ్రామం
-332వ ఉరుసుమహోత్సవం
-2.50 లక్షల భక్తులు పాల్గొనున్నట్లు అంచనా
-ప్రత్యేక బస్సులు, ప్రత్యేక పోలీసులతో బందోబస్తు ఏర్పాటు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** భక్తుల పాలిట కొంగు బంగారమైన గంజహళ్లి గ్రామంలోవెలసిన మహత్మబడేసాబ్332ఉరుసు మహోత్సవం ఈనెల 22 నుంచి 24వ తేదీ వరకు జరుగుతున్నట్లు పీఠాధిపత లుతెలిపారు.స్వామి వారిఉరుసుకులమతాలకుఅతీతంగా జరుగుతుంది. దర్గ ధర్మకర్తలు కూడా హిందువులు కావడం ఇక్కడి విశేషం. మార్చి 22న శ్రీవారి గంధం, 23వ తేది శ్రీవారి ఉరుసు, 24వ తేదీ స్వామివారి జియారత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉరుసు సందర్భంగా భక్తులకు భోజన సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్వామి వారు జీవసమాధి అయి ఇప్పటికి 332 ఎళ్లు అయిందని స్వామి వారి మహిమలు గురించి వివరించారు. 23వ తేది జరిగే ఉరుసు మహోత్సవంలో మన రాష్ట్రంలో నుంచే కాక కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు తదితర ప్రాంతాల నుంచి దాదాపు 2 లకల నుంచి 2.50లకల మంది భక్తులు పాల్గొంటారని వారి అందరికి సౌకర్యాలు అందించేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు ఉరుసుకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఆర్టీసీ అధికారులు ఎమ్మిగనూరు, ఆదోని,పత్తికొండ డిపోల నుంచి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే గోనెగండ్ల నుంచి భక్తులు గంజహళ్లికి వెళ్లేందుకు ఆటో లు కూడా ఉంటాయని తెలిపారు. భక్తులకు తాగునీటి సమస్య రాకుండా ఉండేందుకు గాను గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆర్డబ్ల్యూఎస్ అధికారుల ఆధ్వర్యంలో 25 ట్యాంకర్లతో నీటిని నిరంతరం సరఫరా చేయనున్నట్లు తెల స్సుంది. అలాగే పలు రాజకీయ పార్టీల నాయకులు కూడా ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తున్నారు. ఉరుసు మహోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గాను పోలీసు అధికారులు ప్రత్యేక బందోబస్తు నిర్వహిస్తున్నట్లు సీఐ చంద్రబాబు తెలిపారు.

**గ్రామంలో పాలు అమ్మరాదని స్వామి వారి శాపం:** గ్రామంలో పాలు అమ్మకం జరపరాదని బడేసాహెబ్ స్వామి వారు శాపం ఇచ్చారు. పాలు అమ్మకాలు జరిపి ఇల్లు వృద్ధిలోకి రాదని ఆయన అప్పట్లో శపించారు. ఈ కారణంగా గంజహళ్లి గ్రామంలో ఇప్పటి వరకు పాలు అమ్మకాలు జరపరు. ఇంట్లో ఎన్ని పాలు ఉన్నప్పటికి ఉచితంగా ఇతరులకు ఇస్తారే తప్ప డబ్బులకు అమ్మకాలు జరపరు. అలాగే గోహత్య చేయరాదని, పంటధాన్యంను గ్రాసంకు నిప్పు పెట్టరాదని అట్లా చేస్తే వారికి కుష్టు వ్యాధి సోకుతుందని బేడేసా స్వామి శపించడంతో ఇప్పటి వరకుగ్రామంలో ప్రజల మధ్య ఎన్ని గొడవలు ఉన్నప్పటికి గోహత్యగాని వంటలకు, గ్రాసం తగ్గల బెట్టారు. గతంలో ఇట్లా చేసిన వారికి కుష్టు వ్యాధి సోకినట్లు గ్రామస్థులు తెలుపుతున్నారు.





స్వామివారి జీవ సమాధి, స్వామివారి ఉహాచిత్రం

**ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమం:** దర్గా కమిటీ ఆధ్వర్యంలో ప్రతి గురువారం భక్తులకు ఉచితభోజన సౌకర్యం ఏర్పాటు చేస్తారు. ఎంత మంది వెళ్లినప్పటికి భోజన సౌకర్యం కల్పిస్తా మని దర్గా కమిటీ చైర్మన్ చిన్న ముద్దుగోలు, కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే అమావాస్య రోజున కూడా ఉచిత భోజన సౌకర్యం ఉంటుందన్నారు.

**భక్తులకు ఇబ్బందులు లేకుండ చూసుకుంటాము: దర్గ కమిటీ :** స్వామివారి ఉరుసులో లక్షల సంఖ్యలో భక్తులు పాల్గొంటారు. వారి చలువ పందిళ్లు, విశ్రాంతి వసతి, తాగునీరు, ఉచిత భోజనం ఏర్పాటు చేస్తున్నామని భక్తులకు ఏలాంటి ఇబ్బం దులు రాకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని స్వామివారి మునిమనవళ్లు దర్గా అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు, పీఠాధిపతి చిన్నముద్దుగోలు స్వామి, పీఠాధిపతి షేక్ మహాబాబా బాషా, తెలిపారు.

# కల్లుకుంట. హెచ్ మురువణీ గ్రామాలలో అభివృద్ధి పనులు ప్రారంభం

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** మంత్రాలయం నియోజక వర్గం టిడిపి ఇంచార్జీ రాఘవేంద్ర రెడ్డి సహకారంతో పెద్దకడబూరు మండల పరిధిలోని కల్లుకుంట. హెచ్.మురువణీ గ్రామాలలో సిమెంట్ రోడ్డు సిమెంట్ డ్రైనేజీల వంటి నిర్మాణం పనులకు కల్లుకుంట గ్రామ టిడిపి నాయకులు దాసప్ప రెడ్డి. తాయన్న. వలీ నర్సింహులు. అలాగే. హెచ్. మురువణీ గ్రామంలో సిమెంట్ రోడ్డు. డ్రైనేజీ నిర్మాణం పనులకు గ్రామ టిడిపి నాయకులు చంటోడు. నరసయ్య లు శుక్రవారం భూమి పూజ చేసి జెసిబితో పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అలాగే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో గ్రామాభివృద్ధికి లక్షలాది రూపాయలు వెచ్చించి గ్రామంలో సిమెంట్ రోడ్డు. మురుగు కాలువలు నిర్మాణం వంటి పనులకు శ్రీ కారం చుట్టడం జరిగిందని. అంతేకాకుండా తమతమ గ్రామంలో ఒకొక్క వర్కుకు గాను సిమెంట్ రోడ్డ. డ్రైనేజ్ నిర్మాణంకు రూ10.లక్షలతో అభివృద్ధి పనులు చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సైబర్ నేరాలు,మహిళల భద్రత ప్రధాన లక్ష్యం

- ప్రజల అప్రమత్తం చాలా అవసరం.. డిఎస్పీ భార్గవి



**నందవరం, మేజర్ న్యూస్ :** సైబర్ నేరాలను అరికట్టడంతో పాటు మహిళా భద్రత పై ప్రత్యేక నిఘా పెట్టడమే మా పోలీసులకు ముందున్న ప్రధాన కర్తవమని ఎమ్మిగనూరు డిఎస్పి భార్గవి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి,నందవరం ఎస్ఐ తిమ్మారెడ్డి వారి సిబ్బందితో కలిసి ముగతి గ్రామాన్ని సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన సమావేశం లో వారు మాట్లాడుతూ మహిళల భద్రత,రోడ్డు భద్రత, సైబర్ క్రైమ్ లపై చైతన్యం గురించి అవగాహనా కల్పించారు..ముఖ్యంగా మహిళలపై జరిగే నేరాలపై మహిళా భద్రత కోసం ప్రత్యేకంగా ఉన్న చట్టాల వివరించారు.అలాగే సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా అప్రమత్తం అవ్వాలన్నారు. వారు ఎలాంటి మోసాలకు పాల్పడుతున్నారని ముందుగానే గ్రహించి మీ వివరాలను అపరిచితులకు తెలుపకూడదు అన్నారు. రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని చిన్నచిన్న విషయాలకు ఆవేశాలు లోను కాకుండా సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు ఏదైనా సమస్యలు ఉంటే తమను ఆశ్రయించాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్,టిడిపి మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ భార్గవ్ యాదవ్,టిడిపి గ్రామ అధ్యక్షులు గుగ్గిరి నరసింహులు,గొర్రెల సంఘం అధ్యక్షులు కొండారెడ్డి,ఏపి మోడల్ స్కూల్ చైర్మన్ రవి గౌడ్,ఫీల్డ్ అసిస్టెంట్ కదుబూరి,తాయన్న,వార్డు మెంబర్ నాగరాజు,అగ్సర్ బాషా,చాకలి రామకృష్ణ,టైలర్ సోమేష్,మంత్రికి రాజు,దమ్మిడి సోమేష్,వెంకటేష్ గౌడ్,వినోద్ గౌడ్,సురేష్ గౌడ్,రంగన్న,ఈరన్న,విశ్వనాథ్,నాగరాజు,గ్రామ మహిళలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధువరులను ఆశీర్వదించిన

# వైసీపీ నాయకులు

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలం పోలకల్ గ్రామంలో వైసీపీ నాయకుడు ఎలకప్ప వారి వివాహకార్యక్రమానికి వైసీపీ నాయకులు హాజరయారు. గ్రామ వైసీపీ నాయకులు ఎలకప్ప గారి ఎర్రన్న ఆహ్వానం మేరకు ఎర్రన్న మనుమడు ఈరాపోగు పవన్ కుమార్, అలేఖ్య వివాహానికి మాజీ కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, ఆదిమూలపు సతీష్, మాజీ ఎమ్మెల్యే మాణిగాంధీ,పోలకల్ ప్రభాకర రెడ్డి,మండల వైసీపీ కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్ని నూతన వధువరులను ఆశీర్వదించి, అనంతరం వైసీపీ నాయకులను కార్యకర్తలను ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు కదిలారు.



# వైభవంగా మారెమ్మ ప్రతిష్ట

**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వడ్డెమాను గ్రామంలో శుక్రవారం మారెమ్మ సహిత సుంకుల పరమేశ్వరి అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా గ్రామ పెద్దలు పోచా నాగిరెడ్డి, మాజీ సర్పంచులు కట్టా సత్యం రెడ్డి, కేశవరెడ్డి నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ముందుగా అమ్మవార్లకు ప్రదోష పూజలు, మండప అవహన పూజలు, వాస్తు ,నవగ్రహ యోగిని మండప దేవత అవాహనము, అగ్ని ప్రతిష్టాపనము, తీర్థ ప్రసాదములు వేద ఆశీర్వచనము తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



అమ్మవార్లను బ్రాహ్మణ కొట్కూరు ఎస్సై మణికంఠ దర్శించుకున్నారు. గ్రామ భక్తాదులు గ్రామ ప్రజలు మహిళలు అమ్మవార్లకు నైవేద్యాలు, టెంకాయలు సమర్పించారు.

# బుగ్గ రామేశ్వర స్వామి హుండీ లెక్కింపు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** కాల్వబుగ్గలో వెలసిన శ్రీ బుగ్గ రామేశ్వర స్వామి దేవస్థాన శాశ్వత అన్నదాన హుండీతో పాటు బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు సమర్పించిన హుండీ ఆదాయాన్ని లెక్కించినట్లు ఆలయ ఈఓ మద్దిలేటి తెలిపారు. మొత్తం రూ.5,52,410ల ఆదాయం వచ్చినట్లు వెల్లడించారు. దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రమేష్; ఆలయ ఈఓ మద్దిలేటి, ధర్మకర్త మండలి చైర్మన్ కాటినేని నారాయణల ఆధ్వర్యంలో హుండీని లెక్కించారు. శాశ్వత హుండీల ద్వారా రూ.4,50,404, శాశ్వత అన్నదాన హుండీ ద్వారా రూ.20,886లు, బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన తాత్కాలిక హుండీ ద్వారా రూ.81,120లు మొత్తం కలిసి రూ.5,52,410ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులతో పాటు పలువురు పాల్గొన్నారు.



# రోడ్లపైనే ఆవులు..ప్రజలకు తప్పని ఇబ్బందులు

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్లలోని బస్టాండ్ నుంచి జమ్ములమడుగు చౌరస్తా వరకు ప్రధాన రహదారిపై ఆవుల మంద విచ్చలవిడిగా తిరుగుతుండటంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కడ పడితే అక్కడ రోడ్లపైనే ఆవులు సేదతీరుతుండటంతో వీటిని పట్టించుకునే నాథుడే లేకపోవడం వల్ల వాహనదారులు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. పలుమార్లు వాహనదారులపై ఆవులు దాడి చేస్తుండటంతో చిన్న చిన్న గాయాలతో వాహనదారులు పడుతున్న కష్టాలు అన్ని ఇన్ని కావు. ఈ విషయాన్ని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి దృష్టికి ప్రజలు తీసుకెళ్ళడంతో స్పందించిన మంత్రి వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించినప్పటికి వీటిని పట్టించుకోక పోవడంతో ఈ సమస్య రోజు రోజు తీవ్రం అవుతుండటం వల్ల ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లపై తిరుగుతున్న ఆవులను గోశాలలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# శ్రీశైలంలో అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** చైత్ర మాసంలో పౌర్ణమి తరువాత శ్రీశైల భ్రమరాంబా దేవి అమ్మవారికి కుంభోత్సవం జరపడం సంప్రదాయం.ఈ సంవత్సరం ఏప్రిల్ 7న ఈ కుంభోత్సవం నిర్వహించబడుతుంది. అమ్మవారికి సాత్త్వికబలి నిర్వహించేందుకు (కొబ్బరికాయలు, గుమ్మడికాయలు,నిమ్మకాయలు మొదలగునవి సమర్పించడం)ఈ కుంభోత్సవం జరిపించడం ఆనవాయితీ. కుంభోత్సవం రోజున స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతి సమర్పించడం ప్రధాన ఘట్టం.కాగా ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే ప్రతి మంగళవారం,శుక్రవారం రోజులలో అమ్మవారికి కొబ్బరికాయలను సమర్పించడం జరుగుతోంది. ఇందులో భాగంగా శుక్రవారం అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో ముందుగా అమ్మవారి ఆలయ ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు,కుంకుమలతో వాటికి పూజాదికాలు జరిపించడం జరిగింది.తరువాత అమ్మవారికి ఈ కొబ్బరికాయలు శాస్త్రోక్తంగా సమర్పించారు.



# మల్లన్న సేవలో కార్మిక శాఖ మంత్రి సుభాష్

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శుక్రవారం దర్శించుకున్నారు.దర్శనార్థమై ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న మంత్రికి అధికారులు, అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం వేద ఆశీర్వచనలు అందించి శేష వస్త్రం, లడ్డూ ప్రసాదాలు, చిత్రపటంతో మంత్రిని సత్కరించారు.



# బైరెడ్డి కుటుంబంలో చిచ్చు పెట్టడం పద్ధతి కాదు!

- మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

**పగిడ్యాల మేజర్ న్యూస్:** గ్రామంలో ఒకరు లేక ఇద్దరూ బైరెడ్డి కుటుంబంలోనే చిచ్చు పెట్టడం... దైవ కార్యక్రమాలకు రాజకీయ రంగు పూయడం పద్ధతి కాదని కొంతమంది గ్రామంలో కుటుంబాల మధ్యనే కాదు అన్యోన్యంగా ఉండే భార్యాభర్తల చిచ్చుపెట్టే వారు ఉన్నారని నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం మండల పరిధిలోని పాత ముచ్చుమర్రి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి, మాశమ్మ, గంగమ్మ విగ్రహాల ప్రతిష్ట సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పుడు మాటలు విని కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసుకోవడం చాలా తప్పు అన్నారు. ఆస్తులు పోయినా ప్రజాసేవలో నిమగ్నమైన కుటుంబం మాది అన్నారు. అదుపు తప్పిన గ్రామాన్ని పాత పద్ధతికి తీసుకువచ్చి క్రమశిక్షణతో నడుపుకుంటూ రైతుల గ్రామ ప్రజలు బాగుండాలన్నదే తమ ఉద్దేశం అన్నారు. దివంగత ప్రధానమంత్రి పీవీ నరసింహారావు గ్రామానికి వచ్చారని, ఇదే గ్రామం నుంచి బైరెడ్డి శబరి ఎంపీ అయ్యారని ఇది ఒక చరిత్ర అన్నారు. చిన్నారిని సైతం ఇక్కడ అత్యాచారం చేశారని శవం ఇంతవరకు కనపడలేదన్నారు. తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డులో కొవ్వు కలిపారని ,వైసీపీ నాయకులను దేవాలయాల్లోకి రానివ్వరు అన్నారు. గ్రామంలో స్మశానం నిర్మాణం చేయాలని అంతేగాక వేణుగోపాల స్వామి దేవాలయం పాటు శివాలయాలు, జంబుకేశ్వరం ఆలయం ఎక్కడ లేదని శిథిలా వ్యవస్థకు చేరుకున్నాయని వాటిని త్వరలో బాగు చేస్తామన్నారు. గ్రామంలో వైద్యశాల ఏర్పాటు చేయాలన్నారు. దివంగత మాజీ మంత్రి శేషశయాన రెడ్డి సంకల్పం లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం కట్టాలని లక్ష్మీ చెన్నకేశవ స్వామి గుడికి భూమి పూజ చేశారని ,తన తండ్రి తన చేతులమీదుగా తుది శ్వాస విడిచారని, ఆయన సంకల్పాన్ని నెరవేర్చాలన్నారు. ఆడపిల్ల జోలికి వెళ్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

## శ్రీఅంకాళమ్మ వారికి
# విశేష పూజలు



శ్రీశైలం,మేజర్ న్యూస్:లోక కల్యాణం కోసం శ్రీశైల క్షేత్ర గ్రామ దేవత అయిన శ్రీ అంకాళమ్మ వారికి అభిషేకం,విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా)ఈ విశేషపూజ జరిపించబడు తోంది.ఇందులో భాగంగా శ్రీ అంకాళమ్మ వారికి అభిషేకం,విశేష అర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించ బడ్డాయి. కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణా న్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం శ్రీ అంకాలమ్మవారికి పంచామృ తాభిషేకం,హరిద్రోదకం, కుంకుమో దకం,గంధోదకం, పుష్పోదకం, విశేష అభిషేకం అర్చనలను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు.

## ప్రైవేట్ పనులకు...
# మున్సిపల్ కార్మికులు?

- రైస్ మిల్లులో పనులు చేయించిన ఘటన వెలుగు
- కమర్షియల్ చెత్తతో పెరిగిన భారం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలో మున్సిపల్ కార్మికులను ప్రైవేట్ పనులకు వినియోగిస్తున్నారన్న ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. పట్టణ పారిశుద్ధ్య పనుల కోసం నియమించబడిన కార్మికులతో ట్రాక్టర్ ద్వారా ఒక ప్రైవేట్ రైస్ మిల్లులో పొట్టు ఎత్తించిన ఘటన చర్చనీయాంశమైంది. ఫిర్యాదు చేసినప్పటికి అధికారులు స్పందించలేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. కమర్షియల్ చెత్త సేకరణలోనూ నిబంధనలు పాటించడం లేదని సమాచారం. ఫంక్షన్ హాలు, హోటల్స్, షాపులు, ఆసుపత్రులలో చెత్త కోసం ప్రత్యేక వాహనం ఉండాల్సి ఉండగా వార్డులలో తిరిగే ట్రాక్టర్లతోనే కమర్షియల్ చెత్తను తరలిస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. దీంతో రెండు ట్రిప్పులు తిరగాల్సిన వాహనం మూడు ట్రిప్పులు తిరగాల్సి రావడంతో పనిభారం పెరుగుతుందని కార్మికులు వాపోతున్నారు. ఒక ట్రాక్టర్‌కు నలుగురు కార్మికులు ఉండాల్సి ఉండగా తక్కువ సిబ్బందితోనే పనులు చేయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కంప్యాక్ ట్రాక్టర్లకు ముగ్గురు అవసరం ఉండగా ఇద్దరినే నియమిస్తున్నారని సమాచారం. అలాగే మామూలు ట్రాక్టర్‌కు నలుగురు కార్మికులు ఉండగా ముగ్గురిని మాత్రమే కేటాయించినట్లు సమాచారం. అధిక పనిభారం వల్ల కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నతాధికారులు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు, కార్మికులు కోరుతున్నారు.


ప్రైవేట్ రైస్ మిల్లులో పొట్టు ఎత్తుతున్న మున్సిపల్ కార్మికుడు

# శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించిన డీఈఓ

**చాగలమర్రి,మేజర్‌న్యూస్:** మండలంలోని ముత్యాలపాడు గ్రామ సమీపంలోని బడ్స్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న కౌట్స్ గైడ్స్ శిక్షణా కార్యక్రమాన్ని డీఈఓ జనార్ధన్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెపొందించడం ద్వారా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కౌట్స్ మరియు గైడ్స్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. నాలుగు రోజులపాటు ఇచ్చే ఈ శిక్షణను కౌట్స్ మరియు గైడ్స్ యూనిట్‌కు చెందిన కౌట్స్, గైడ్‌లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కౌట్స్ క్రమశిక్షణకు మారుపేరని ప్రతి విద్యార్థి ఇందులో చేరాలన్నారు. కౌట్స్ సర్టిఫికేట్‌లు కలిగిన విద్యార్థులకు విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్ సౌకర్యం ఉంటుందన్నారు. అనంతరం డి.ఈ.ఒను బడ్స్ కరెస్పాండెంట్ రెవరెండ్ వలపర్ల పాల్‌రాజారావు , హెచ్.ఎం సింధూరలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ రఘురామిరెడ్డి, జిల్లా క్లౌడ్స్ అధికారులు ఆంటోనివియా , ఫరహానా, కార్యదర్శి శ్రీనివాసులు, పిడిలు ఆశా జ్యోతి, భారతి, అమీర్ బాష , తదితరులు పాల్గొన్నారు.



పాధ్యాయులతో డీఈఓ జనార్ధన్ రెడ్డి

సూర్య www.suryaa.com

శనివారం | 21 ఫిబ్రవరి 2026

## జిల్లాస్థాయి విల్లువిద్య పోటీలు ప్రారంభం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** నగరంలోని ఔట్‌డోర్ స్టేడియంలో జిల్లా స్థాయి విల్లు విద్య పోటీలను ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శంకర్ శర్మ ప్రారంభించారు. విల్లు విద్య సంఘం కార్యదర్శి నాగరత్నమయ్య ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా.శంకర్ శర్మ పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల నైపుణ్యం, ఏకాగ్రత పెరుగుతుందన్నారు. కులాలను, మతాలను, ప్రాంతాలను ఏకం చేసి దేశభక్తిని కలిగించే శక్తి ఒక్క స్పోర్ట్స్‌కే ఉంటుందన్నారు. విల్లు విద్య ఎంతో ప్రాచీనమైనదని ఒలంపిక్స్‌లో సైతం భారతీయులు పతకాలు సాధించారన్నారు.


విల్లు విద్య పోటీలను ప్రారంభిస్తున్న శంకర్ శర్మ

## ఆదాయ వనరులు సృష్టించుకోవాలి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** పంచాయతీలు సొంత ఆదాయ వనరులను సృష్టించుకోవాలని శిక్షకులు గోపాల్, కృష్ణలు సూచించారు. స్వర్ణ పంచాయతీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ నాగ అనసూయ, ఏఓ వెంకటరమణయ్య, సచివాలయాల ఇంచార్జ్ అధికారి సుధీర్ కుమార్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు, గ్రామాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆస్తి పన్ను ఇతర పన్నులు, వివిధ మార్గాల ద్వారా పంచాయతీలకు సొంతంగా ఆదాయం సమకూర్చుకోవాలని సూచించారు. పంచాయతీల అభివృద్ధికి ఆర్థిక వనరులు కీలక మని, ఆదాయ వనరుల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.


పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇస్తున్న అధికారులు

## పీఎఫ్ లెక్కలపై మున్సిపల్ ఉపాధ్యాయుల ఆందోళన

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** మున్సిపల్ ఉపాధ్యాయుల జీతాల నంచి మినహాయించిన పీఎఫ్ లెక్కలను వెల్లడించి గందరగోళానికి తెర దించాలని ఏపీ మున్సిపల్ టీచర్స్ ఫెడరెషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేష్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టనంలోని టెక్కె పురపాలక ఉన్నత పాఠశాలలో నంద్యాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండేళ్లుగా ప్రావిడెంట్ ఫండ్‌ను ఉపాధ్యాయుల వ్యక్తిగత జిపిఎఫ్ ఖాతాల్లో జయ చేయడం లేదని ఆరోపించారు. ఫిఎఫ్ మొత్తం ఎంత ఉందో తెలియని పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. కార్యక్రమంలో నంద్యాల పట్టణ అధ్యక్షుడు దేవేంద్ర, ఆనంద్, సురేష్, రవికుమార్, షఫక్తుల్లా, ముజాహిద్, పద్మావతి, పంచరత్నం, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సురేష్

## పరివర్తన లైఫ్ సెంటర్‌కు శాశ్వత నీటి సౌకర్యం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని 38వ వార్డు ఎస్ఆర్‌బీసీ రోడ్డులో ఉన్న హెచ్‌ఐవి పరివర్తన లైఫ్ సెంటర్‌కు శాశ్వత నీటి సౌకర్యం కల్పిస్తూ టీడీపీ రాష్ట్ర యువ నాయకుడు ఎన్ఎండి ఫయాజ్ బోర్వెల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా సంస్థలకు అవసరమైన సదుపాయాలు కల్పించడం తమ భాద్యత అన్నారు. పరివర్తన లైఫ్ సెంటర్ అబ్రహం లింకన్ మాట్లాడుతూ తమ సమస్యను పరిష్కరించమని ఎవరి వద్దకు వెళ్లినా పరిష్కారాం కాలేదన్నారు. నీటి సమస్యను నెలరోజుల్లోనే పరిష్కరించినందుకు ఎన్ఎండి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ కౌన్సిలర్ మిద్దె చిన్న ఉశేని, బండి సాలమ్మ, శివానాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. బోర్వెల్ ప్రారంభంతో లైఫ్ సెంటర్‌లో ఎంతో మంది శుద్ధనీటి సదుపాయం అందుబాటులోనికి రానుంది.


బోర్వెల్ ప్రారంభిస్తున్న ఎన్ఎండి ఫయాజ్

## ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి భూమి పూజ


**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలోని బుక్కాపురం గ్రామంలో నూతన ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. శుక్రవారం తెలుగుదేశంపార్టీ కంచర్ల శివశంకంర్‌చౌదరి ఆద్వర్యంలో కేసికెనాల్ ప్రాజెక్టు బన్నూరు రామలింగారెడ్డి, ఎంపీపీ బుడ్డారెడ్డి యశశ్విని, తహశీల్దార్ రమాదేవి పాల్గొని ఈ భూమి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ నియోజకవర్గ అభివృద్దిలో భాగంగా బుక్కాపురానికి రూ.36లక్షలతో ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేయించారు. ఈ ఆరోగ్య కేంద్రానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శామాల జనార్ధన్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జీ మౌళీశ్వర్‌రెడ్డి, సర్పంచ్ వరలక్ష్మి, ఉల్లి మధు, ఉశేన్, కేశవరావు, సాయిబాబా టీడీపీ నాయకులు పాల్గొన్నారు.


భూమి పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

# జగనన్నతోనే ప్రజా సంక్షేమం

◆ఎర్రకోట సమక్షంలో వైకాపాలో చేరిన తమ్ముళ్లు

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి** జగనన్నతోనే ప్రజా సంక్షేమం జరుగుతుందని అందుకే 2029 ఎన్నికల్లో మనందరు శ్రమించి జగనన్నను గెలిపించుకోవాలని, పార్టీకోసం కష్టపడిన వారందరికి అండగా ఎర్రకోట కుటుంబం వెన్నంటి ఉంటుందని ఎమ్మిగనూరు మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, పార్టీ సమన్వయకర్త ఎర్రకోట రాజీవ్‌రెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట నివాసంలో నందవరం మండలం మాచాపురంకు చెందిన తెలుగుతమ్ముళ్లు వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన 20 కుటుంబాల వారిని పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైకాపాలో చేరిన వారిలో సుధాకర్‌రెడ్డి, సప్పోగు తిక్కయ్య, జీవరత్నం, వీరారెడ్డి, ఇమానియెల్, కులుంబాలు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపాకు మైనార్టీలు , బిసి, ఎస్సి, ఎస్టి సామాజిక వర్గాలతో పాటు రైతులు, మహిళలు, యువత అందరి సహకారం ఉండాలని ఆకాంక్షించారు. మీ బతంలో మరోమారు జగనన్న ముఖ్యమంత్రి అయిదే పేద వర్గాలు బాగుపడతాయని గుర్తు పెట్టుకుని పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో గురజాల నరసింహారెడ్డి, గడ్డం నారాయణరెడ్డి, ప్రకాష్‌రెడ్డి, గోపాల్, దిలీప్, సత్యన్న, శాంతిరాజు, జ్ఞానేంద్ర, దానం, మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


పార్టీలో చేరిన వారితో ఎర్రకోట రాజీవ్‌రెడ్డి

## మురికినీటి మయంగా కోట్ల విజయభాస్కర్ రెడ్డి నగర్

**కోడుమూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి నగర్ కాలనీలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న మురికినీటి నిల్వల సమస్యపై సిపిఐ నాయకులు రాజు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న ఈ సమస్య కారణంగా భారీ మురుగు నీరు నిల్వ ఉండి దుర్గంధం వెదజల్లుతోందని ఆయన పేర్కొన్నారు. కాలనీలో సిసి రోడ్లు, శాశ్వత డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఎంపిడిఓ, ఈఓఆర్‌డి, గ్రామ పంచాయతీ అధికారుల దృష్టికి ఎన్నిసార్లు వినతిపత్రాలు అందించినా ఎలాంటి ఫలితం లేదన్నారు. అధికారులు నిధులు లేవంటూ కాలనీ సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. లల్లా ఉన్నతాధికారులు స్వయంగా కాలనీని సందర్శించి తక్షణ చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## అన్నదాతలు రైతు కార్డు కలిగి ఉండాలి

నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ : ప్రతి అన్నదాత ప్రభుత్వం అందిస్తున్న రైతు కార్డును తప్పనిసరిగా కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి ప్రసాద్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని రాయమాల్పురం, భీమవరం గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలను సందర్శించి రైతు విశిష్ట సంఖ్యకు సంబంధించిన నమోదు ప్రక్రియను అలాగే వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న సాంకేతిక అంశాలైన డ్రోన్ యాప్, రైతు యాప్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు రైతు కార్డు ద్వారా కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. రైతులు తమ ఫోన్‌లలో డ్రోన్ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకుంటే మందుల పిచికారికి డ్రోన్‌ను బుక్ చేసుకోవచ్చని తెలిపారు. అలాగే రైతు యాప్ ద్వారా వ్యవసాయ శాఖకు సంబంధించిన వివరాలను తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధవకారి, వ్యవసాయ సహాయకురాలు తేజశ్విని, లలిత, తదితరులు పాల్గొన్నారు.


రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయ శాఖ అధికారులు

# కార్పొరేట్ల సంపద పంచితేనే సామాజిక న్యాయం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** దేశ సంపద కొద్ది మంది చేతుల్లో కేంద్రీకృతమైందని, పన్నుల ద్వారా సేకరించి ప్రజలకు పంచినప్పుడే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు తెఇపారు. అంతర్జాతీయ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా బొమ్మలపత్రం కూడలిలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలతో రాజ్యాంగ సంస్థలను బలహీనపరుస్తోందని తెలిపారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం 12 ఏళ్లుగా ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తుందని ధ్వజమెత్తారు. రాజ్యాంగ సంస్థలను తన గుప్పిట్లోకి తీసుకొని గుత్తాధిపత్యం చెలాయిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ బాబాఫకృద్దీన్, కడియం సాంబశివుడు, అబులేసు, ఇజాస్‌లు మాట్లాడుతూ సంపద, వారసత్వ పన్నులను పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ శక్తులకు ఏకంగా 20 లక్షల కోట్ల రూపాయల రుణమాఫీలు చేసిన పాలకులు, సామాజ్య ప్రజలకు ఇచ్చే పథకాలను మాత్రం ఉచితాలు అంటూ అవహేళన చే స్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాముడు, భూమన, శ్రీనివాసులు, సోమన్న, నేసే ప్రసాద్, హరినాథ్, తుపాకల వెంకటేశ్వర్లు, రమేష్, పెరుమాళ్ల రాముడు, చిన్నయ్య, శేఖర్, నాగరాజు, ధ నుంజయ్, తిరుపతి, శేఖర్, పెద్దమున్న, సుంకన్న, తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

# డ్రగ్స్ నిర్మూలన బాధ్యతను విస్మరిస్తున్న పాలకులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని, డ్రగ్స్ రహిత సమాజమే నిజమైన స్వేచ్ఛ సమాజమని ఆర్ఆర్ హాస్పిటల్ అధినేత ల్యాప్రోస్కోపిక్ సర్జికల్ స్పెషలిస్ట్ డా. రాహుల్ తెలిపారు. శుక్రవారం నగరంలోని కొత్త బస్టాండ్ వద్దనున్న కార్మిక, కర్షక భవన్‌లో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ జిల్లా కమిటీల ఆద్వర్యంలో డ్రగ్స్, గంజాయిని అరికడదాం-యువత భవిష్యత్తును కాపాడుదాం అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర అధ్యక్షతన జరిగింది. సమావేశానుద్దేశించి డా. రాహుల్, సాహితీ స్రవంతి రాష్ట్ర కార్యదర్శి జంధ్యాల రఘుబాబు, ప్రజా స్వామ్య సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ రామకృష్ణా రెడ్డి, ప్రజారోగ్య వేదిక జిల్లా నాయకులు ప్రసాద్ శర్మ, జెవివి జిల్లా అధ్యక్షులు బీడీ సుధీర్ రాజులు మాట్లాడుతూ స్వీయ నియంత్రణ ద్వారా డ్రగ్స్‌ని అరికట్టగలమని, పుట్టిన, చచ్చిన మందు, డ్రగ్స్ వాడడం అనేది ఓ కల్చర్‌గా మారిందన్నారు. వైద్య విద్యార్థులకు డ్రగ్స్‌పై ప్రత్యేకమైన పాఠ్యాంశం చేర్చాలన్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సాయి ఉదయ్ తీర్మాణం ప్రవేశపెడుతూ కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు అబ్దుల్లా, రత్నం ఏసేపు, ఆనంద్ బాబు, రాధాకృష్ణ, లక్ష్మన్న, శ్యామల, చంద్రశేఖర్, సుభాన్, ఇబ్రహీం, శ్రీనివాసులు, నాగరాజు, రమణ, ఆనంద్, అశోక్, రాజు, ఉమాదేవి, శ్రీనివాసులుతో పాటు హుస్సేన్ బాషా, ప్రకాష్, కిషన్ రెడ్డి, సుకన్య, కృష్ణ, రఫీ, నరసింహులు, నోమేస్వరి, అంజి, పృద్వీ, హేమంత్, సాయి మురళీ, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డా. రాహుల్

సూర్య www.suryaa.com



## ఆదాయ వనరులు పెంపొందించుకోవాలి

**చాగలమర్రి,మేజర్‌న్యూస్‌:** ప్రతి గ్రామ పంచాయితీ సొంత ఆదాయ వనరులకు పెంపొందించుకోవడం ద్వారా మరింత అభి వృద్ధి చెందుతుందని ఎంపిడిఓ తహీర్ హుసేన్ అన్నారు. శుక్రవారం చాగలమర్రి పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యా లయ భవనంలో రాష్ట్రీయ గ్రామీణ స్వరాజ్ అభియాన్ 2025 – 2026 సంబంధించి పంచాయితీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్‌ల ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థలు కేవలం కేంద్రం నుంచి ఇచ్చే నిధులపైనే ఆధార పడకుండా సొంత ఆదాయ మార్గాలను అన్వేశించాలని సూచించారు. అనంతరం శిక్షకులు ప్రదీప్ అన్సర్ బాష, నరేంద్రలు గ్రామ పంచాయితీ ఆదా య వనరుల పెంపునకు సాంకేతిక వ్యూహాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో వి.ఎస్.డబ్ల్యు.ఎస్ డిప్యూటీ ఎంపిడిఓ తారకేశ్వరీ, పంచాయితీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, రాజేష్ , చిన్నబ్బి, రాజశేఖర్, డిజిటల్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహీర్ హుసేన్

## వైసీపీ రాష్ట్ర బూత్ కమిటీ సెక్రటరీగా రవీంద్రారెడ్డి

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సెక్రటరీగా మండలంలోని కొక్కెరంచ గ్రామానికి చెందిన రవీంద్రారెడ్డిని పార్టీ ఎన్నిక చేసింది. ఈ మేరకు శుక్రవారం వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా రవీంద్రారెడ్డి మాట్లాడుతూ పార్టీకి చేసిన సేవలను గుర్తించి పదవి వచ్చినట్లు తెలిపారు. తనపై నమ్మ కం ఉంచి పదవి ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రసిడెంట్ భైరెడ్డి సిద్ధార్థరెడ్డి, పార్టీ సమన్వయకర్త ధారా సుధీర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. రవీంద్రారెడ్డికి మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.



రవీంద్రారెడ్డి

## సైబర్, ట్రాఫిక్ భద్రతపై అవగాహన

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** మహిళలు–బాలల రక్షణ–సైబర్, ట్రాఫిక్ భద్రతలపై జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్‌లలో పోలీసు అధికారులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సిఐలు, ఎస్‌ఐలు పాఠశాలలు, గ్రామాలు, పట్టణాలను సందర్శించి ప్రధానంగా మహిళలపై నేరాలు, బాల్య వివాహాల నిరోధం, గుడ్ టచ్–బ్యాడ్ టచ్‌పై అవగాహన, ఈవ్‌టీజింగ్‌పై నియంత్రణ, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, ట్రాఫిక్ నిబంధనలు, పోలీస్ సేవల గురించి వివరించారు. ఏవైనా అనుమానస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 112, 100, 1930లకు ఫోన్ చేయాలన్నారు.

## నేడు మంత్రిచే శుద్ధ జల కేంద్రం ప్రారంభం

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్లలోని చౌడేశ్వరీ దేవాలయం వద్ద నూతనంగా నిర్మించిన శుద్ధ జల కేంద్రాన్ని శనివారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బిసి జనార్థన్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించనున్నట్లు డిప్యూటి ఎంపీడీవో ప్రకాశ్ నాయుడు తెలిపారు. అనంతరం ఆర్టీసి బస్టాండ్ నుంచి కోవెలకుంట్ల గ్రామ పంచాయతీ వరకు స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## వాహనచోదకుల రక్షణ కవచం... హెల్మెట్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** వాహన చోదకులకు హెల్మెట్ ప్రాణ రక్షణ కవచమని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎం శ్రీహర్ష పేర్కొన్నారు. శుక్రవారం కెపియస్ కార్యాలయంలో మున్సిపల్ కార్మికులకు హెల్మెట్‌లు పంపిణీ చేశారు. రహదారి ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి వాహనదారులు నిర్లక్ష్యం వీడి తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. గత కొంతకాలంగా రోడ్డు ప్రమాదాలపై కెపియస్ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు.



హెల్మెట్ అందచేసిన దృశ్యం

## ఉద్యమాలను ఉధృతం చేద్దాం

పత్తికొండ, మేజర్ న్యూస్ : సామాజిక న్యాయం సాధన కోసం ఉద్యమాలకు ఉధృతం చేద్దామని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రయ్య పేర్కొన్నారు. శుక్రవారం సీపీఐ జాతీయ సమితి పిలుపులోభాగంగా, పత్తికొండలో స్థానిక చదువుల రామయ్య భవనం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ చేపట్టి సీపీఐ పట్టణకార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ముందుగా నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామచంద్రయ్య మాట్లాడుతూ, పాలక ప్రభుత్వాలు రాజ్యాంగ విరుద్ధ పాలన ఫలితంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలు పెరిగిపోతున్నాయని, దేశంలో 75శాతం సంపద 10శాతం కార్పొరేట్ శక్తుల చేతుల్లో ఉందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురుదాస్, కారన్న, పెద్ద ఈరన్న, నెట్టికంఠయ్య, ప్రజాసంఘాల నాయకులు రంగన్న, ఎం.కె. సుంకన్న, చంద్ర, నరసింహులు, రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.




ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రయ్య

# బాధితులకు అండగా నిలువాలి

◆ నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్

**అవుకు, మేజర్‌న్యూస్‌:** నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ శుక్రవారంనాడు కొలిమి గుండ్ల, అవుకు పోలీసు స్టేషన్‌లను తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలు మరియు స్టేషన్‌లోని రిషప్షన్ రూమ్, స్టోర్ రూమ్, లాకప్ , గదులు , రికార్డులు పరిశీలించారు. పలు రికార్డులు, పెండింగ్ కేసుల వివరాలు వాటి దర్యాప్తు మరియు పురోగతిపై ఆరాతీశారు. స్టేషన్‌లోని వివిధ కేసులలో పట్టుబడిన వాహనాల వివరాలపై ఆరాతీశారు. పోలీసు స్టేషన్‌కు వచ్చే పిర్యాదుదారుల సమస్యలను ఓపికతో విని చట్ట పరిధిలో వాటిని పరిష్కరించాన్నారు. బాధితులకు అండగా నిలువాలని సూచించా రు. అత్యవసర సంఘటనపై త్వరితగతిన స్పందించి బాధితులకు న్యాయం చేసి ప్రజల లో పోలీసు ప్రతిష్ట పెంచేలా విధులు నిర్వర్తిం చాలి. పోలీసు స్టేషన్ పరిధిలోని గ్రామాలలో ప్రజా సంబంధాలు మెరుగుపరుచుకొనుట, ఎలాంటి అల్లర్లు గొడవలు జరగకుండా గ్రామ సభలు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలు, సైబర్ క్రైమ్ నేరాలు మహిళల భద్రతపై అవగా హన కల్పించాలన్నారు. స్టేషన్ నందు 112 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉపయోగించే ట్యాబ్‌లు వాటిని సిబ్బంది ఉపయోగిస్తున్న పనితీరుపై ఆరా తీసి బీట్ డ్యూటీలలో పోలీసులు సూచన లు చేయడం జరిగింది. సిబ్బందితో సమావేశమై వారు నిర్వహించే విధులు వారికి నియమించబడిన గ్రామాల వివరాలు అక్కడి పరిస్థితులపై ఆరా తీశారు. అనంతరం సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరిస్తానని హామి ఇవ్వడం జరిగింది.



పోలీసు సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ సునీల్ షోరాన్

## ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు బారికేడ్ల అందజేత

**ఆదోని, మేజర్ న్యూస్ :** ఆదోని పట్టణంలోని భారతి సిమెంట్ డీలర్ మహేశ్వరి ఏజెన్సీస్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ సిఐ అబ్దుల్ గౌస్‌కు సిగ్నల్స్ వద్దకు 10 బారికేడ్లను భారతి సిమెంట్ జిల్లా సేల్స్ మేనేజర్ ఇక్బాల్ బాషా పేర్కొన్నారు. ఈ మేరకు భారతి సిమెంట్ నిర్వాహకులు వినోద్, ఆనంద్‌లు మాట్లాడుతూ, మా దుకాణం తరపు నుండి ఆదోని ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యల నిర్మూలన కోసం బారికేడ్లు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం సిఐ అబ్దుల్ గౌస్ మాట్లాడుతూ, యువకులు మంచి ఆలోచనతో ముందుకు వచ్చి వారి కంపెనీలతో సంప్రదించి సుమారు 60 నుండి 80వేల రూపాయలు విలువగల భారీకేడ్లు మా స్టేషన్‌కు అందించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో భారతి సిమెంట్ టెక్నికల్ ఇంజనీర్ ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.




భారీకేడ్లను అందజేస్తున్న భారతి సిమెంట్ నిర్వాహకులు

## గ్రామాల అభివృద్ధికి నిధులను రాబట్టండి

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని మండల ప్రజా పరిషత్ సమావేశం మందిరం నందు డిప్యూటి ఎంపీడీవో మురారి ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశ కార్యక్రమాన్ని మండలంలోని పంచాయ తీ అభివృద్ధి అధికారులకు(1–5) గ్రేడ్‌లు అన్ని సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లకు నిర్వహించారు. ఎంపీడీవో మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధి కొరకు సొంత నిధుల ను సమకూర్చుకొనుటకు ఆదాయ వనరుల మార్గాలను కనుగొనా లని సూచించారు. సొంత ఆదాయ వనరులు సమకూర్చుకొనుటకు బంగారు పంచాయతీ పోర్టల్ అను అంశంపై మండల స్థాయిలో శిక్షణా కార్యక్రమం జరిగింది. ఖాళీల స్థలాలపై ఎల్‌ఓసి ఇవ్వకుండా చూడాలని ఆస్తి బదలాయింపుకు చలానా కట్టించుకోవాలని వెలుగోడు మేజర్ పంచాయతీ కార్యనిర్వహణ అధికారి నరేంద్ర తెలిపారు.

## శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్ :** సీపీఐ జిల్లా స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయా లని సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గం మంత్రాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో మార్చినెల 1,2,3వ తేదిలలో జరుగు జిల్లా స్థాయి సైతాంతిక శిక్షణ తరగతులు కరపత్రాలను సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, జిల్లా సహాయ కార్యదర్శి మునెప్పలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం హందూ ముస్లింల మధ్య మత ఘర్షణ సృష్టించి భారత రాజ్యాంగం పౌరులకు ఇచ్చిన మత స్వేచ్ఛ మత, సాంప్రశ్యతకు భంగం కలిగించేటువంటి పద్దతుల్లో లౌకిక వ్యవస్థ ను దెబ్బతీస్తున్నారు. కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి భాస్కర్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు రంగన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి థామస్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రాజు పాల్గొన్నారు.



పోస్టర్లను విడుదల చేస్తున్న సీపీఐ నాయకులు

## విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఛలో విజయవాడ

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** విద్యార్థుల హక్కుల సాధన కోసం ఫిబ్రవరి 27న నిర్వహించనున్న ఛలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పీడీఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు పిలుపునిచ్చి బీసీ కాలేజీ హాస్టల్‌లో గోడపత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.6,400 కోట్ల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉన్నత విద్యార్థుల స్కాలర్షిప్‌లకు అడ్డంకిగా మారిన జీఓ నెంబర్ 77ను రద్దు చేసి యూనివర్శిటీల్లో ఖాళీగా ఉన్న 4200 పోస్టులను భర్తీ చేయాలని కోరారు. వసతి గృహాల్లో మెస్సు, ఇతర చార్జీలు పెంచి ఇవ్వాలని, ఫీజు బకాయిల కారణంగా కళాశాలల విద్యార్థులను ఒత్తిడి చేస్తున్నాయి ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజి, దేవేంద్ర, శివ, సతీష్, గిరి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల ఉద్యోగుల నిరవధిక సమ్మె

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక, జేఏసి ఆద్వర్యంలో ప్రాథమిక వ్య వసాయ సహకార సంఘాల ఉద్యోగులంద రూ తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై ఈ నెల 16న నిరవధిక సమ్మెకు దిగారు. తమ స మస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాడి తీరుతామని, డిమాండ్లు సాధించే వరకు వెన క్కి తగ్గేది లేదని వారు స్పష్టం చేశారు. ప్రధా నంగా ప్రభుత్వ జీఓ నెం. 112ను వెంటనే ర ద్దు చేయాలని, అలాగే జీఓ 36ను అమలు పరిచి 2019, 2024లో రివైజ్డ్ పే స్కేల్స్ బకా యిలు చెల్లించాలని, అప్పటివరకు మధ్యంత ర భృతి ఇవ్వాలన్నారు. సహకార సంఘాల సిబ్బంది ఎంపికను డిసిసిబిల ద్వారా కాకుం డా పిఏసిఎస్‌లే స్వయంగా నిర్వహించుకునే లా చూడాలని, కెపాసిటీ టు పే నిబంధనను సడలించాలని డిమాండ్ చేశారు. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ క్లర్కులను వెంటనే రెగ్యులర్ చేయాలని, డిఎల్‌ఈసి ద్వారా నియామకాల ను ఆపాలని ఐక్యవేదిక నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




ధర్నా చేస్తున్న వ్యవసాయ సంఘాల ఉద్యోగులు

## కర్ణాటక మద్యం పట్టివేత

**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్ :** అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్న సంఘట న శుక్రవారం చోటు చేసుకొంది. మాధవరం చెక్‌పోస్టు ఎక్సైజ్ సిఐ ప్రసాద్ రావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా గదనహల్ గ్రామానికి చెందిన ఉరుకుందప్ప అనే వ్యక్తి గిలక సూగురు నుండి హోండా యాక్టివ్‌పై కర్ణాటక మద్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా, సిఐ చెక్‌పోస్టు దగ్గర సిబ్బందితో తనిఖీలు , దాడులు నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ దాడుల్లో సిబ్బంది హనుమేష్, గుల్షన్, రమణబాబు, శ్రవణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.


స్వాధీనం చేసుకున్న కర్ణాటక మద్యాన్ని చూపుతున్న పోలీసులు

## మోడల్ స్కూల్ ఆరో తరగతి ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

**బేతంచెర్ల, మేజర్‌న్యూస్ :** బేతంచెర్ల మండల పరిధిలోని గోరుమానకొండ ఏపీ మోడల్ స్కూల్ ఆరవ తరగతి ప్రవేశం కొరకు ప్రస్తుతం ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ టి. మరియా దాస్ తెలిపారు. ఫిబ్రవరి 24 వ తేదీ నుంచి మార్చి 31వ తేదీలోపు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 12వ తేదీ గోరుమానుకొండ మోడల్ స్కూల్ నందు నిర్వహించుదునని తెలిపారు. ఫలితాలు ఏప్రిల్ 27వ తేదీన ప్రకటించి అదే రోజు మెరిట్ లిస్టు, సెలక్షన్ లిస్ట్ తయారు చేసి రోస్టర్ ప్రకారం విద్యార్థులను ఎంపిక చేయడం చేయడం జరుగుతుందని తెలిపారు.

## అరటి గెలలు, విద్యుత్ తీగల చోరీని అరికట్టండి


పోలీసు స్టేషన్ ఎదురుగా మాట్లాడుతున్న రైతులు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలో వరుసగా జరుగుతున్న అరటి గెలలు, విద్యుత్ తీగల చోరీని అరికట్టాలంటూ రైతు లు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. శుక్రవారం దీనిపై మహానంది ఎస్సై రామ్మోహ న్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. అనంతరం రైతులు, కూటమి నాయకులు మాట్లాడుతూ ఇటీవల కాలంలో వరుస దొంగత నాలతో అటరి గెలలు మాయమవుతున్నాయని, విద్యుత్ మోటర్ల వద్దనున్న కేబుల్ వైర్లను దొంగ లించుకుపోతున్నారని దీనిపై చర్యలు తీసుకోవాలంటూ కోరారు. అసలే పంట నష్టం వాటిల్లి తీ వ్రంగా నష్టపోతుంటే దొంగతనాలతో రైతు నష్టపోవాల్సి వస్తుందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షు లు కంచెర్ల శివశంకర్ చౌదరి, జనసేన నాయకులు పెద్దమురళీ, రైతులు ఉల్లి నరేష్, కోడిద్దుల రమేష్, పంద్లం భూపాల్, అనిశెట్టి రమణ, మంద రవి, పాశం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండలంలోని నన్నూరు గ్రామానికి చెందిన ఓ మహిళ అదృశ్యమైనట్లు ఎస్ఐ సునీల్ కుమార్ శుక్రవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన కటిక అమీనా బీ ఈ నెల 15న ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో కర్నూలు వెళ్తే ఆటో ఎక్కి వెళ్లినట్లు కుటుంబ సభ్యులు కటిక అబ్దుల్ మాలిక్ తెలిపారన్నారు. 15వ తేదీ నుండి ఇప్పటివరకు ఆమె ఆచూకీ తెలియరాలేదన్నారు. అమీనా భర్త మహమబూబ్ బాషా ఐదేళ్ల క్రితం అనారోగ్యంతో మరణించారని, ఆమె కుమారుడు కటిక బడేసా వలీకి కరెంట్ షాక్ తగలడంతో సరిగా మాట్లాడలేదని, భర్త మృతి, కుమారుడు ఆరోగ్య పరిస్థితి బాలేదని బాధపడుతుండేదని, దీంతో అమీనా బీ తీవ్ర మానసిక ఒత్తిడికి గురైందని వైద్యులను సంప్రదించినా పూర్తిగా కోలుకోలేదన్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఆమె ఆచూకీకి తెలిస్తే 9121101067ను సమాచారం అందించాలని కోరారు.



## బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**ఆదోని రూరల్, మేజర్‌న్యూస్ :** భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ పేర్కొన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ, భక్తుల మనోభావాలు పవిత్రమైనవి. వాటిని అవహేళన చేసిన రాజకీయాలకు మా పార్టీ ఎప్పటికీ మౌనం పాటించదు. అవసరమైతే ప్రజలతో కలిసి రోడ్లపైకి వస్తాం, ఇంది మా సంకల్పమన్నారు. విశ్వాసాలతో రాజకీయ ఆటలు ఆడొద్దని, దేవుడిని అవమానించిన వారిని ప్రజల క్షమించరని, భక్తుల గౌరవం కోసం పో రాట కొనసాగుతుందన్నారు.



మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షురాలు

# పది పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు పరీక్షలు
- డిఆర్ఓ రాము నాయక్


మాట్లాడుతున్న డిఆర్ఓ రాము నాయక్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో అధికారులతో సమీక్ష నిర్వ హించారు. మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు జిల్లాలోని 130 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు జరుగుతాయని తెలిపారు. మొత్తం 25,035 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలు చేయాలని సూచించారు. ఫ్లైయింగ్ స్క్వాడ్‌లకు డిప్యూటీ తహశీల్దార్లను నియమించగా ఎలక్ట్రానిక్ వస్తువుల కు అనుమతి లేదని తెలిపారు. కేంద్రాలలో ఫస్ట్ ఎయిడ్ కిట్లు, త్రాగు నీరు, లైటింగ్, పారిశుద్ధ్యం సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. మాల్‌ప్రాక్టీస్ నివారణకు కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు సమీపం లోని జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని ఆదేశించారు. పరీక్షల నిర్వ హణలో ఎలాంటి సమస్యలు తలెత్తినా పరిష్కరించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశంలోడీఈఓ జనార్దన్ రెడ్డి, సిఐ సూర్యమౌళి, ఖజానా అధికారి లక్ష్మీదేవి పాల్గొన్నారు.

# గ్రామదేవతల దీవెనలే దేశాభివృద్ధికి పునాది

- వైభవంగా పాత ముచ్చుమర్రిలో చౌడేశ్వరీదేవీ, మశమ్మ, గంగమ్మ నూతన ఆలయాల ప్రతిష్ఠ


అమ్మవారిని దర్శించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు

పగిద్యాల మేజర్ న్యూస్ : గ్రామ దేవతల దీవెనలే దేశాభివృద్ధికి పునాది అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు లోక్ సభ టిడిపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నంద్యాల ఎంపీ స్వగ్రామమైన పాత ముచ్చుమర్రి గ్రామంలో బైరెడ్డి కుటుంబం ఆధ్వర్యం లో, వేద పండితులు తెలకపల్లి రఘురామ శర్మ పర్యవేక్షణలో వైభవంగా శ్రీ చౌడేశ్వరీదేవీ, శ్రీ మశమ్మ, శ్రీ గంగమ్మ అమ్మవార్ల నూతన ఆలయాలు, విగ్రహాల ప్రతిష్ఠ నిర్వ హించారు. గ్రామ దేవతలకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్ శివచరణ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి, ఆయన సతీమణి బైరెడ్డి భారతమ్మ, బైరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, ఆయన సతీమణి బైరెడ్డి శ్రీలత, కూతురు బైరెడ్డి అనూషా రెడ్డి, కర్నూలు ఎంపీ బస్తిపాడు నాగరాజు తదితరులు విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ మా గ్రామం ముచ్చుమర్రి, నా నంద్యాల జిల్లా ప్రజలతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని రాష్ట్ర ప్రజలు, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని దేశ ప్రజలందరికీ గ్రామ దేవతల ఆశీస్సులు, దీవెనలు ఉండాలనీ ప్రత్యేక పూజలు చేశామన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం

మహానంది, మేజర్‌న్యూస్ : తిమ్మాపురం ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైనట్లు ప్రిన్సిపల్ లక్ష్మణరావు తెలిపారు. ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం ఈ నెల 23 నుండి మార్చి 31వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఏప్రిల్ 12న ప్రవేశ పరీక్ష ఉంటుదన్నారు. ఓసి, బిసిలు రూ. 200, ఎస్సీ, ఎస్టీల కు రూ. 125లు రుసుము ఉంటుందన్నారు. విద్యార్థులు సెప్టెంబర్ 01- 2014 నుండి 31 ఆగస్టు 2016 మధ్య జన్మించి ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు రెండు సంవత్సరాలు వయో పరిమితి ఉంటుందన్నారు.

## నేడు స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం


నంద్యాల మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నేడు మూడవ శనివారం 18వ వార్డు ఎన్‌జిఓస్ కాలనీ, 20వ వార్డు లలితా నగర్‌లో జీరో వేస్ట్ లక్ష్యంతో ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ కమీషనర్ బండి శేషన్న తెలిపారు. పాఠశాలలు, కోచింగ్ సెంటర్లు, కాలనీలలో శుభ్రత కార్యక్రమాలు వీ-వేస్ట్ సేకరణ నిర్వహిస్తున్నట్లు తెలిపా రు. ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంపై దృష్టి పెట్టినట్లు కమీషనర్ తెలిపారు. ఎన్‌జిఓస్ కాలనీలో రామాలయం వద్ద జరిగే కార్యక్రమంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి పాల్గొననున్నట్లు తెలిపారు. సమావేశంలో శానిటేషన్ సూపర్‌వైజర్ మురళీధర్, మున్సిపల్ ఏఈ రసూల్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

- ఏపిఎన్‌జిఓస్ రాష్ట్ర సహ అధ్యక్షులు దస్తగిరిడ్డి
- నంద్యాల తాలుకా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక


నూతనంగా ఎన్నికైన నంద్యాల తాలుకా కమిటీ

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఏపి ఎన్‌జిఓస్ కృషి చేస్తుందని ఏపిఎన్‌జిఓస్ రాష్ట్ర సహ అధ్యక్షులు దస్తగిరిడ్డి అన్నారు. పెండింగ్ డిమాండ్లను సాధించుకొనేందుకు సమిష్టికి పోరాడాలని పిలుపునిచ్చారు. జిల్లా ఏపిఎన్‌జిఓస్ కార్యాలయంలో శుక్రవారం నంద్యాల తాలుకా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హుసేన్‌రెడ్డి, నరసారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో తాలుకా అధ్యక్షులుగా విజయారెడ్డి, కార్యదర్శిగా అంకిరెడ్డి, కోశాధికారి రవితో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికలకు జిల్లా జాయింట్ సెక్రటరీ వైఎన్‌వి ప్రసాద్ పరిశీలకుడిగా వ్యవహరించారు. దస్తగిరిరెడ్డి మాట్లాడుతూ నూతన కమిటీ అందరిని సమయం చేసుకుంటూ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. హుసేన్‌రెడ్డి, నరసారెడ్డిలు మాట్లాడుతూ ప్రభుత్వం పిఆర్‌సి కమిషన్‌ను వెంటనే నియమించాలన్నారు. తక్షణమే మధ్యంతర భృతి ప్రకటించాలన్నారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులు విజయారెడ్డి, అంకిరెడ్డిలు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న డిఎలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల తాలుకా మాజీ అధ్యక్షులు మణిశేఖర్‌రెడ్డి, మరియు జిల్లా కార్యవర్గసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.